వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 25, జులై, 2023 | 16 పేజీలు


## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



వివరాలు లోపలి పేజీల్లో

# ఊరట్టం జలప్రళయం



2 లో..

తూములవాగు ప్రవాహానికి కొట్టుకుపోయిన ఊరట్టం రోడ్డు

పొలాల్లో ఇంకా తగ్గని వాగు ప్రవాహం ఇసుక మేటలు

గత యాత్ర ముందు కూడా ఇదేవిధంగా రోడ్డంతా నాశనం

అధికారులు ఇప్పటి వరకు ఊరట్టాన్ని సందర్శించలేదు

గ్రామస్తులు నడువలేని విధంగా మారిందని ఆవేదన

మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీలో కురుస్తున్న కుండపోత వర్షాలకు మేడారం సమీపంలోని తూముల వాగు వరద తాకిడికి రోడ్డు కొట్టుకుపోయాయి. ప్రమాదకరంగా మారాయి. కన్నెపెల్లి పక్క నుండి ప్రవహిస్తున్న తూములవాగు మూడు రోజులుగా పొంగి ప్రవహించింది. వరదతో కన్నెపెల్లి వెళ్ళే రోడ్లు ఊరట్టం నుండి మేడారం వెళ్ళే సీసీ రోడ్లు అంతా కొట్టుకుపోయి గుంతలు ఏర్పాడ్డాయి. దీంతో గ్రామస్తులు నడవలేని పరిస్థితిలో నెలకొంది. నిత్యావసర సరుకుల కోసం వైద్యానికి బ్యాంకు ఋణాలకు వెళ్ళాలంటే రోడ్డుపై ప్రయాణించలేని విధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఈరోడ్డు మీదుగా వెళ్ళేదెలా?



16 లో..

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం

రోడ్డు మరమ్మత్తులకు కలెక్టర్ నిధుల మంజూరు

తూతూ మంత్రంగా మరమ్మత్తులు

గుంతల మయంగా మంగపేట రోడ్లు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

మంగపేట జూలై24, ప్రభాతవార్త

మంగపేట మండలంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా గుంతలే దర్శన మిస్తున్నాయి గత కలెక్టర్ నిధుల నుండి రోడ్ల మరమ్మత్తుల కోసం డబ్బులు కెటాయించగా కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నాశిరకంగా పనులు చేసి డబ్బులు తీసుకున్నారు.

## ప్రతి ఏటా ఇక్కడ గింతే మరీ..!



16లో..

వాహనాలు దిగబడడం ఖాయం

## ఆయిల్ ఫాం స్కీంలు రైతులకు వివరించాలి

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గౌస్ హైదర్



16లో..

## గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



16లో.. గిరిజన దర్బార్‌లో పీవో అంకిత్

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఐటిడీఏ పీవో అంకిత్ అన్నారు. స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతులను పరిష్కరించాలని కోరుతూ పీవోకు వినతిపత్రాలు అందజేశారు. గోవిందరావుపేట మండల, చల్వాయి గ్రామానికి చెందిన అప్పని లక్ష్మీనారాయణ అంగన్‌వాడ కేంద్రాల యొక్క బిల్లులు చెల్లించాలని కోరుతూ

# ఊరట్టం జలప్రళయం

(మొదటి పేజీ తరువాయి..)

సీసీ రోడ్లన్ని కొట్టుకుపోయాయని, విద్యుత్ స్థంబాల మొదట మట్టంతా కొట్టుకుపోయి కింద పడే విధంగా ఒరిగాయి. భయాంకరంగా మారాయని, ఇలాంటి వరద సంఘటన గత యాత్రకు ముందు జూలైలో వచ్చిందని రోడ్లన్ని నాశనం అయ్యాయని తెలిపారు.

**ఊరట్టం వైపు కన్నెత్తి చూడని అదికారులు**

తూములవాగు పొంగి పొర్లడంతో వరద తాకిడికి రోడ్లు కొట్టుకుపోగా అధికారులు ఏ మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మూడు వైపులా వెళ్ళే రోడ్లు మాత్రం రోడ్డంతా పోయి పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ప్రమాదకరంగా మారడంతో ప్రయాణించలేని విధంగా లేకపోవడంతో రోడ్డు దిగి పొలాల నుండి వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికైనా అదికారులు దృష్టి పెట్టి ఊరట్టం గ్రామాన్ని సందర్శించి జలప్రళయంగా మారిన ఊరట్టంపై రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా గల పంట పొలాల్లో సైతం సముద్రాన్ని తలపించే విదంగా వాగు వరద నిలకడగా ఉందని తెలిపారు.

**ఇప్పట్లో ఈ పనులు చేసేనా ...?**

వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్డును మరమ్మత్తు పనులు ఇప్పట్లో చేసేనా అని ఊరట్టం గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కన్నెపెళ్ళి నుండి ప్రవహిస్తున్న తూముల వాగుతో కన్నెపెల్లి గ్రామానికి రైతుల పొలాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. దీంతో పొలాలు సాగుచేయలేని విధంగా నెలకొందని కన్నెపెళ్ళి గ్రామస్తులు అంటున్నారు. అధికారులు దృష్టి పెట్టినప్పటికి రోడ్డుపై పడిన పెద్ద పెద్ద గుంటలను మరమ్మత్తు పనులు ఇప్పట్లో జరిగేనా అని అంటున్నారు. ఐటిడిఏ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడితే తప్ప ఈ రోడ్డు మరమ్మత్తు పనులు చేయలేరని అంటున్నారు.





## మల్హార్‌లో కరెంట్ కోతలు...

**బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ సరఫరాలో లేదా..?**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**మల్హార్‌రావు, జూలై 24, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు మండల వ్యాప్తంగా విద్యుత్ కోతలు సర్వసాధారణం అన్నట్లుగా మారింది. పగలు రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు నిరంతరం కొనసాగుతూనే ఉంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా..?లేక మరే ఇతర కారణమో తెలియని పరిస్థితి నెలకొంది. అసలే వర్షాకాలం దోమలు వృద్ధి వవీపరీతంగా పెరిగింది. ఇంట్లో ఉన్న చిన్నారులు దోమల కాటుకు గురై డెంగ్యూ, మలేరియా తదితర ప్రాణాంతకమైన వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. తాడిచర్లలో పది నిమిషాల పాటు కరెంటు కోత అనే చందంగా వ్యవస్థ తయారైంది. ఇలా ఇంతకు ముందు అంత అద్వాన్నమైన పరిస్థితి ఎప్పుడు రాలేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. సీజనల్ వ్యాధులే కాకుండా చీకటి పడితే ఏ క్రిమికీటకాల భారిన పడుతామోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ కరెంటు సక్రమంగా సరఫరా చేసే చర్యలు మాత్రం తీసుకోవడం లేదని పలువురు ప్రజలు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కరెంటు సరఫరా సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## పీరీలను దర్శించుకున్న శ్రీనుబాబు



**కాటారం, జూలై 24, ప్రభాతవార్త**

మొహరం ఉత్సవాలలో భాగంగా కాటారం మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పీరీలను దర్శించుకున్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు వేసే విధానంపై అవగాహన పొందాలి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఈవీఎం ద్వారా ఓటు వేసే క్రమంలో తలెత్తే సమస్యలను నివృత్తి చేసుకొనేందుకు ప్రజలు, కొత్త ఓటర్లు ఈ కేంద్రాన్ని సందర్శించి ఓటు వేసే విధానం గురించి అవగాహన పొందాలని ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అద్యక్షురాలు లైలా, రాష్ట్ర సలహాదారు శ్రీనివాస్‌రావులు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ ప్రదర్శన కేంద్రాన్ని వారు సందర్శించారు.

ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటి నుండి రజిత, సుధా, అశ్విని, అంజు పాల్గొన్నారు.

## ఆగస్టు రెండోవారంలో ఛలో హైదరాబాద్

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24 ప్రభాతవార్త :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్దత కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు రెండో వారంలో జరగబోయే ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ బహిరంగ సభకు మాదిగ ఉపకులాల విద్యార్థులు లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్‌చేశారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి రాజకీయంగా మాదిగలు బుద్దిచెబుతారని హెచ్చరించారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు డాక్టర్ మధుహారీస్, రాంబాబు, నిశాంత్, ప్రశాంత్, పూర్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మాదిగ విశ్వరూపం సభ మన ఆత్మ గౌరవం

**ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులై కదలి రావాలి**

**వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ**

**వరంగల్ జూలై24 ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తుందని ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులై కదలి రావాలని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్‌లో ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎంఇఎఫ్ జతీయ నాయకులు కుమ్మరి రాజన్నతో కలిసి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 29 ఏళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్ ఆగస్టు రెండవ వారంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ మన ఆత్మ గౌరవం లాంటిదని ప్రతి ఒక్కరూ పాల్గొనా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మందరాజు మాదిగ, జాతీయ నాయకులు కొత్తూరు ప్రబాకర్ మాదిగ, ఆకారపు మురళి మాదిగ, తోట శ్రీను మాదిగ, రాజారపు కిరణ్ మాదిగ, తదతరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్వాకంతో రైతులకు నష్టం



**చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త**

కాంట్రాక్టర్ నిర్వాకం మూలంగా రైతులకు తీవ్ర నష్టం కలిగిన సంఘటన మండలంలో నెలకొంది. బాదిత రైతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పాపయ్యపేట, ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామాల నుండి పాఖాల వట్టెవాగు ప్రవహిస్తుంటుంది. ఇటీవలే దీనిపై ప్రభుత్వం చెక్‌డ్యామ్ నిర్మాణానికి నిధులు మంజూరి చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో చెక్‌డ్యామ్‌కు నీటి ప్రవాహం పెరుగుతుంది. కాగా రాత్రికి రాత్రే చెక్‌డ్యామ్ మట్టి కట్టను అక్రమంగా గండి పెట్టారని రైతులు పేర్కొన్నారు. దీంతో ఈ ఆయకట్టు క్రింద ఉన్న దస్రునాయక్, దేవేందర్, నర్సింహా, వాల్య, చేరలు అనే రైతుల విద్యుత్ మోటర్లు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయన్నారు. అంతేగాక చెక్‌డ్యామ్‌కు గండి పెట్టడంతో భారీగా వరద నీరు క్రిందికి వెళ్లి నారుమళ్లు, పంట పొలాలు దెబ్బతిన్నాయన్నారు. నీటిని కాపాడుకునేందుకు చెక్‌డ్యామ్ మంజూరి చేస్తే దానిని కాపాడాల్సిన కాంట్రాక్టర్ ఏకంగా గండి పెట్టడం పట్ల వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. దీనిపై సంబందిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జనార్ధన్

**కాటారం, జూలై 24, ప్రభాతవార్త**

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవలె మరణించిన మృతుల కుటుంబాలను సోమవారం కాటారం సర్పంచ్ తోట రాధమ్మ ఆదేశాల మేరకు ఎంపిటీసీ తోట జనార్ధన్ పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని గంట గూడెంలో గంట సమ్మయ్య మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా కాటారంలో గడ్డం వైకుంఠం అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. వారివెంట స్థానిక నాయకులు, మృతుల కుటుంబ సభ్యులు, కాటారం గ్రామస్థులు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**మల్హార్‌రావు, జూలై 24, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కూర తిరుపతి అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.44వేల చెక్కును బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ చేతుల మీదుగా లబ్దిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పలిగంటి మమత-నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పులిగంటి రాములు, వార్డు సభ్యులు పదువలి, గడ్డం సంపత్, నాయకులు మిరాయాల పద్దు రావు, కూర సత్తయ్య, పొట్ల రాజయ్య, సతీష్, మహేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయశాఖ అధికారిని అడప కవిత**

**ఐనవోలు, జులై24, ప్రభాతవార్త**

రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిని అడప కవిత సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పథకానికి 2023 జూన్ 18వ తేదీ వరకు పట్టా పాసుపుస్తకం వచ్చి ఇప్పటి వరకు రైతు బీమా చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. 14-08-1964 నుండి 14-08-2005లోపు వయస్సు గల రైతులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. అలాగే రైతు బీమా చేసుకొని ఉండి ఏమైనా తప్పులు ఉన్న మార్పులు చేసుకోవడానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు కావల్సిన పత్రాలు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లు ఆయా గ్రామాల ఏఈవోలకు సమర్పించాలని ఏవో కోరారు.

# మణిపూర్‌లో జరుగుతున్న దురాగతాల హింసాకాండల పైన నిరసన కార్యక్రమం



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న దురాగతాల,హింసాకాండలపైన సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతినిధి,ప్రజ్ఞ కాలేజీ డైరెక్టర్ పిట్టల సురేందర్ మాట్లాడుతూ మనిపూర్‌లో నగ్నంగా మహిళలను ఊరేగింపు అత్యాచారాలు,హత్యలు అలాగే పురుషులను ఊచ కోత కోస్తూ నర మేధం సృష్టిస్తున్న వారి ఆగడాలను సమాజంలోని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించి నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. అక్కడి ప్రభుత్వాలు, పోలీస్ వ్యవస్థ మద్దతూ ఇస్తున్నట్లుగా ఉన్నదని,ఇలాంటి సంఘటనలు జరగడం దేశంలో ఇదే మొదటి సారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వేచ్ఛ శ్రీ సంస్థ ప్రతినిధి మైన వసంత మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీలను గౌరవించే దేశంగా పేరున్న భరత్ పేరు ఒక్క సారిగా కుప్ప కూలి పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృసి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, నాగేల్లి సారంగం గౌడ్, వసంత కుమారి, వేల్పుల శ్రీలత, ఆబోతు రాజు, కాసుల వెంకటచారి, ఎర్రబోయిన రాజశేఖర్, కోట డేవిడ్, కాసుల రవికుమార్, గట్టు ఆనంద్, మొగిలిచెర్ల రాము, ఆచార్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జీజుల సాగర్, ప్రజ్ఞ కాలేజీ డైరెక్టర్ గుంటి రాంచందర్, ఆచార్య ,ప్రజ్ఞ కాలేజీల లెక్చరర్లు పాల్గొన్నారు.

## పాఠశాల వ్యాన్ బోల్తా

### తప్పిన పెను ప్రమాదం



కేసముద్రం, జూలై 24, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు వెళుతున్న వ్యాన్ అదుపు తప్పి బోల్తా కొట్టిన సంఘటన సోమవారం జరిగింది. ఈ ప్రమాద సంఘటన జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో తల్లిదండ్రులు, పట్టణ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కేసముద్రం మండల కేం ద్రానికి చెందిన శ్రీచైతన్య పాఠశాలకు చెందిన బస్సు సోమవారం సాయంత్రం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద బైపాస్ రోడ్డులో బోల్తా పడింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులను బస్సులో తీసుకువెళుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బైపాస్ రోడ్డులో ప్రయాణిస్తు అదుపుతప్పిన వాహనం రోడ్డు పక్కనే ఉన్న గోతుల్లోకి పడిపోయింది. వెంటనే అక్కడి పరిసరాల్లో ఉన్నవారంత ఒక్క ఉదుటున్న బస్సు వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు అద్దాలను పగులగొట్టి విద్యార్థులను బయటకు తీసారు. బస్సులో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. వీరంతా స్వల్ప గాయాలతో ఈ ప్రమాద సంఘటన నుండి బయట పడ్డారు. బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలకు నెలవుగా మారిన బైపాస్ రోడ్డు మూల మలుపు వద్ద అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



కాటారం, జూలై 24, ప్రభాతవార్త

మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శంకరయ్య(50) అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య నీరజ ఉన్నట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రజాసంఘాలు



దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త

మణిపూర్‌లో కూకి తెగకు చెందిన ఆదివాసీ మహిళను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేయడాన్ని పీవోడబ్ల్యూ స్త్రీ, సంఘటన, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మంపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కూనూర్ సతీష్, కుమార్, శివరాత్రి కుమార్, ఎలకంటి కుమారస్వామి, శ్రీరాముల ప్రశాంత్, కడారి నగేషన, కడారి సురేష్, శివరాత్రి, స్వప్న, కొలువుల రాధిక, మేక సుజాత, కొలువుల స్వామి, బాషబోయిన రాజు, గట్టు మొగిళి, సంకటి సుదర్శన్, కుమ్మరి కుంట్ల రాంబాబు, దండు ఐలయ్య, కొలిపాక సాయి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దొంతి పరామర్శ



దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఏడెల్లి సాంబరెడ్డి మృతిచెందగా ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్లబాబు, నర్సంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు వెళ్లాలి

### - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, జులై 24, ప్రభాతవార్త

బిఆర్ఎస్ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని లలితా కన్వెన్షన్ సెంటర్‌లో బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్, సోషల్‌మీడియా కన్వీనర్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యూత్ కమిటీ, సోషల్‌మీడియా కమిటీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. సీఎం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలియజేశారు. గతంలో ఎమ్మెల్యే అంటే ఐదేళ్ల ఒకసారి ఎన్నికల ముందు వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో కాలికి బలపం పట్టుకొని ఊరూరు తిరుగుతూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు. కరువుతో తండ్లాడిన తెలంగాణలో నేడు నాట్లు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి వచ్చింన్నారు. ఎటు చూసినా తెలంగాణ రాష్ట్రం పచ్చబడిందని గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రజలు చూస్తున్నారన్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కరెంటు సాగు తాగు నీటికి కటకట దేశంలో 24 గంటల ఉచిత కరెంటు వ్యవసాయానికి ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిదులు, యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సోషల్‌మీడియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



రాయపర్తి, జులై 24, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర పురపాలక ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ జిల్లా నాయకులు వనజరాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బెట బాబు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపీటీసీలు బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి. ఉస్మాన్, కుందూరు యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు లేతాకుల యాదవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్, దేదావత్ వెంకన్న, ఎంపిటీసీ భూక్య గోవిందునాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చందురామ్, ఐత కుమార్, పరుపాలి రవీందర్‌రెడ్డి, పోగులకొండ వేణు, మంద యాకుబ్‌రెడ్డి, బిద్దం రంగారెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి,గౌడ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో పాటు రామారం గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు ఇస్తున్నాడని రామవరం సర్పంచ్ కొడారి రవి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు జినుకుల విజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గంలో విద్య, వైద్య, సాగునీటి సరంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నాడని అదేవిధంగా రామవరం గ్రామానికి కూడా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అనేక పథకాలను వర్తింప చేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. రాభోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుంటున్నారన్నారు.

## మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం



నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త

అంబేద్కర్ యువజన సంఘం సంగెం మండల శాఖ కన్వీనర్ మెట్టుపల్లి సునీల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మణిపూర్ ఘటనపై ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మణిపూర్ ఘటనపై వెంటనే స్పందించి కేంద్ర బలగాలతో దాడులు దౌర్జన్యాలను అదుపు చేయాలి.స్థానిక ముఖ్యమంత్రి బీర్ సింగ్ పదవి నుండి వెంటనే తొలంగించాలి.భారత రాజ్యాంగంలో 5 మరియు 6వ షడ్యూల్లో ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ ఆదివాసి మహిళలపై గత రెండు నెలలుగా జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన దుండగులను గురించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగంలో ప్రత్యేకమైన చట్టాలు హక్కులను ఉల్లంఘించిన వ్యక్తులను దేశ ద్రోహులుగా గుర్తించి వారిని ఉరి తీయాలి.దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని,ఇంకా అలాగే కొనసాగితే దళిత ప్రజా సంఘాలు అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, మెట్టుపల్లి శేఖర్, అనిల్, గుండేటి సునీల్, గుండేటి శేఖర్, సంగయ్య, కుమార్, రాజు, దిలీప్, చిత్ర రాజు కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో మణిపూర్ బాధితులకు మద్దతుగా నిరసన ర్యాలీ



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

మణిపూర్‌లో బహుజన స్త్రీలను నగ్నంగా ఊరంతా ఊరేగింపుగా తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీసి బాధితులకు న్యాయం చేయాలని బహుజన ఐక్యవేదిక నర్సంపేట ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు శాంతియుత నిరసన తెలపడం జరిగింది.దుండగులపై కఠిన చర్యలు తసుకోవాలని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు క్షమాపణ చెపప్పడంతో పాటు మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని బహుజన ఐక్యవేదిక నాయకులు కేంద్ర ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక కన్వీనర్ గుండాల మధన్‌కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ ఉదయమ్ సింగ్, ఐఎంఎ నాయకులు, డాక్టర్ వివిమ్ జయుడు, టివివి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, బహుజన ఉద్యమ నాయకులు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్, డా.పెండెం భాస్కర్, జీజుల సాగర్, బొచ్చు రగుపతి, మహిళా నాయకురాల్లు అనూష, సరిత, రమ, నగరబేరినాయక్, జగన్,నాయక్, బేత్రామ్‌నాయక్, మైనారిటీ నాయకులు షేక్ జావిద్, రాయబోస్, ఒంటేరు రాములు, బుర్రి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ ఇచ్చిన పేపర్ ప్రకటన సరైంది కాదు

కాటారం, జూలై 24, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో 19వ రోజుకు చేరుకుంది. పక్షం పైచిలుకు రోజులు దాటిన పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. దీంతో కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గించాలని మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్యకు వినతి పత్రం అందజేశారు. సోమవారం పత్రికలో వచ్చిన వార్తపై జిల్లా డిపిఓ ఆశాలత ఇచ్చినటు వంటి వార్త సరైంది కాదని గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతి ఒక్కరూ కూడా సమ్మెలో పాల్గొంటున్నారని, ఎవరో ప్రయివేటు వ్యక్తులను పెట్టి కేవలం పనులు కాకుండా ఫోటోలకు మాత్రమే అంకితం అవుతున్నారని కార్మికులు



ఆవేదన వ్యక్తం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు దోమల శ్రీనివాస్, ఇనుగాల కొండయ్య, ఆత్మూరి రవి, పెరుగు దేవేందర్, మెంద మల్లేష్, రాజయ్య, సమ్మయ్యతో పాటు కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.




## పంచాయతీ కార్మికులకు మిఠాయి పంపిణీ

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 19రోజులు చేరుకుంది. కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు పత్రిక విలేకరి మంత్రి రాజబాబు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడారు. వర్షాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కావున రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి, వెంటనే సమ్మె విరమింపజేసి విధుల్లో చేరేవిధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వేముల రాజు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రానికి చెందిన గద్దం వైకుంఠం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, దశదిన కర్మలో భాగంగా సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారితో పాటు బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు అల్లెం లక్ష్మీనారాయణ, వేముల రమేష్ తదితరులు ఉన్నారు.

## మౌళిక సదుపాయాలు లేని ప్రభుత్వ పాఠశాల

-ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

కాటారం, జూలై 24, ప్రభాతవార్త

ఎలాంటి మౌళిక సదుపాయాలు లేకుండా మండలంలోని దామెరకుంట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ సోమవారం ప్రకటన ద్వారా ఆరోపించారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కొన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల పక్షం రోజులు గడిచినప్పటికీ పూర్తి స్థాయిలో నోట్బుక్స్ రాలేదని, ఫర్నీచర్ లేదని ఆరోపించారు. విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు తాగేందుకు మంచినీటి సౌకర్యం లేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా పాఠశాలలోని సమస్యలను పరిష్కరించకపోతే సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు బొడ్డు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అభినవ్

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



కాటారం ఎస్ఐగా ఎం.అభినవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గణపురం ఎస్ఐగా విధులు నిర్వర్తించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కాటారం ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండాలని అన్నారు. ఫిర్యాదు దారులు ఎవరైనా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామానికి చెందిన కొడపాక బొందయ్య అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సిఫారసు చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు బొందయ్యకు మంజూరైన రూ.24వేల చెక్కును పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్మన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆదేశాల మేరకు సోమవారం చిదినేపల్లి సర్పంచ్ అంతర్గాం రాజమౌళి, మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నూరి అశోక్, వంగల రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

మల్హర్రావు, జూలై 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటిఆర్) జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ల ఆదేశాల మేరకు మండలకేంద్రమైన తాడిచర్లలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్యాల రామారావు, పాక్స్ డైరెక్టర్ రాజేశ్వరరావు, నాయకులు బూడిద మల్లేష్, గుమ్మడి రవి, సిద్దుల ఓదేలు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అన్నంనేని మధుసూదన్ రావు, యూత్ నాయకులు నవీన్, కామ బాపు, లక్ష్మణ్ రావు, తాండ్ర మల్లేష్, చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఎన్నిక

మల్హర్రావు, జూలై 24, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్ఎంపి. పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ గ్రామీణ వైద్యుల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ భవనంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కుక్కడపు అశోక్, ప్రధాన కార్యదర్శిగా జంగిడి సమ్మయ్య, కోశాధికారిగా వొప్పరి రాజయ్య, ఉపాధ్యక్షులుగా లింగన్నపేట శ్రీధర్, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా వొన్న తిరుపతి రావు, గౌరవ అధ్యక్షునిగా సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్వర్లుతో పాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైద్యులు దేవి భూమయ్య, జిల్లా ఐసి మెంబర్ లింగన్నపేట శ్రీనాథ్, అన్ని గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## మండల సమస్యలపై కలెక్టర్కు వినతి అందజేత

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



కాటారం మండలంలో భారీ వర్షాలకు తెగిన జాదరావుపేట రోడుడన మరమ్మతులు చేపట్టాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు సోమవారం జిలా ్లకేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిని అందజే శారు. అదేవిధంగా కాటారంలో గల 501, 418 సర్వే నంబర్లలో గల రైతులకు పట్టాలివ్వాలని, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు.

## కస్తూరిబాలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థినీలు కేటిఆర్ ఆకృతిలో కూర్చొని ప్రదర్శించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలను చేసుకున్నారు. విద్యార్థినీలకు చల్ల నారాయణ రెడ్డి విద్యా సామాగ్రిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశంలో హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగంలో ప్రథమ స్థానంలో ఉంచిన ఘనత కేటిఆర్కే దక్కుతుందన్నారు. కేటిఆర్ చేసిన ప్రగతి, అభివృద్ధిని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాకుండా భారత యువతకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు దబ్బెట రాజేష్, దుర్గం మల్లయ్య, బోడ తిరుపతి, గోగు రాజేష్, జిల్లెల మల్లేష్, కొండ రాము, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు తరలి రావాలి..

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



వచ్చే నెల ఆగష్టులో హైదరాబాద్లో జరుగబోయే విశ్వరూప మహా సభకు మాదిగలంతా ఏకమై తరలి రావాలని ఎమ్మార్పిఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. సోమ వారం కాటారం మండలంలోని అంకుషాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో విశ్వరూప సభ విజయవంతం కోసం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి మండల కన్వీనర్ వస్తాద్, ఎంఎస్పి కాటారం ఇంచార్జ్ చంద్రగిరి అశోక్, ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు మంతెన సతీష్, అంకుషాపూర్, కొత్తపల్లి గ్రామశాఖల అధ్యక్షులు బొల్లె సతీష్, బొల్లె స్వామి, నాయకులు ఇనుగాల లింగయ్య, చంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి కేటిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు సోమవారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకొని సంబరాలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఊర వెంకటేశ్వర రావు, కొండగొర్ల వెంకటస్వామి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, సమ్మిరెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు,పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త- హన్మకొండ:
మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రివర్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు 47వ పుట్టినరోజు ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తనదైన మార్క్‌పాలనతో, ముందుచూపు తత్వంతో హైదరాబాద్ నగరాన్ని విశ్వానికి పరిచయం చేశాడని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రానికి రాని పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చినటువంటి ఘనతన కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, నర్సింగరావు, మానస రాంప్రసాద్, నాయకులు కేశవరెడ్డి, వీరేందర్, పులి రజినీకాంత్, సుంచు కృష్ణ, కూచన సునీల్, సురేందర్ రెడ్డి, శ్రీధర్, సంపత్‌రెడ్డి, లక్ష్మణ్‌తో పాటు వివిధ డివిజన్లకు సంబంధించిన అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

ప్రభాతవార్త- హన్మకొండ:
కేసిఆర్ పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకపోతే... నీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం డబుల్ బెడ్ రూం ఇండ్లపై జిల్లా కలెక్టర్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో ఈటల హాజరై భారీ వర్షంలోను జోరుగా జోరుగా బిజెపి ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలైన అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టియ్యలేని చాతకాని ప్రభుత్వమన్నారు. తెలంగాణ రాక ముందు ఇచ్చిన హామీలు కేసిఆర్ ఎందుకు నెరవేరుస్తలేరన్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం అబ్బూరి పడే రీతిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని కేసిఆర్ చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు సాధ్యం కాదు... వారికి డబ్బులిస్తే వారే ఇండ్లు కట్టుకుంటారని ఆనాడే చెప్పాము... కానీ కేసిఆర్ మామాట వినలేదన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చాక కేసిఆర్ కళ్లు నెత్తికెక్కాయన్నారు. టేని ధర్నా రాజకీయ కార్యక్రమం కాదు. పేద ప్రజల ఆంక్షలను నెరవేర్చే సభ అన్నారు. బాట సింగారంలో కట్టిన ఇండ్ల గొడవలు పెచ్చులూరి పోయాయి కానీ అర్హులకు అందలేదు. మేము సందర్శిద్దామని వెళ్తుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని నన్ను పోలీసులతో అరెస్టు చేయించారన్నారు. 2023 తర్వాత మీ ప్రభుత్వం ఖతమే.... మళ్లీ కేసిఆర్‌కు ఓటు వేయమని పేద ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు జరగలేదన్నారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇస్తామని అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు అయినా లబ్దిదారులకు ఇల్లు ఇవ్వకుండా కేసిఆర్ సర్కారు పేద ప్రజలను మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జి డా. వి.మురళీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, ములుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, గురుమూర్తి, శివకుమార్, డా.పెసరు విజయచందర్‌రెడ్డి, గజ్జ సత్యనారాయణరావు, కోరబోయిన సాంబయ్య, రావుల కిషన్, దేవు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి



రాయపర్తి, జూలై 24, ప్రభాతవార్త
పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య, మద్యల వెంకన్న, మాజీ సర్పంచ్ అయిత ఉప్పలయ్య, కుంట రాజు, పేరని ప్రవీణ్, దేవవతు రామ, రాజ్‌కుమార్, వెంకన్న, రాజు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటాం



రాయపర్తి, జూలై 24. ప్రభాతవార్త
వీఆర్‌ఏలకు పే స్కేల్‌తో పాటు విద్యా అర్హత కలిగిన వీఆర్‌ఏలకు వివిధ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జీవో విడుదల చేసిన సందర్భంగా మండల వీఆర్ఏలు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర ఐటి పురపాల శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్ర పంచాయతీరాజ్‌గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు చిలుముల వెంకటయ్య, వీఆర్ఏలకు సీఎం కేసిఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. రమేష్, ఎల్లయ్య, యాకయ్య, మ్య, పద్మ, ప్రవీల, రాజయ్య, వెంకటరాములు, రవి, కిరణ్, గణేష్, బిక్షపతి, రాజు, సాయికుమార్, మహేందర్, పావయ్య, రాములు, అఖిల్,రాజు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలి




ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి సోమవారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీలోని పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షంలో తడుస్తు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్జీప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, కోకన్వీనర్ డాక్టర్ అనిల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, డా.మధుకర్‌రావు, డా.శ్రీధర్‌కుమార్, డా.సుధీర్, తరుణ్, రమణబాబు, డా.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి

పరకాల, జూలై 24, ప్రభాతవార్త
ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు ఇవ్వాలని మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పరకాల ఎమ్మెల్యే డీసీహెచ్‌ఎస్‌ఆర్ మెడికల్ సూపరింటెండెంట్, హన్మకొండ జిల్లా డా.గౌతమ్‌చౌహాన్‌ను కలిసి అందజేశారు. ఈ ఎస్ఐ, పిఎఫ్‌లను సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరకాల యూనియన్ నాయకులు ఆర్.కృష్ణ, పెండ్ల రాజు, మేకల శివ, జనార్ధన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# కేయూలో మొక్కలు నాటిన టీఆర్ఎస్‌వీ విద్యార్థులు



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24
ప్రభాతవార్త :
కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని కేయూలో టీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేదారపు సుధాకర్, బైరిపాక ప్రశాంత్, చిరంజీవి, ఇతర టీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మధుమోహన్‌లాల్‌కి ఆర్ట్స్ కాలేజీలో సంతాపసభ



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24
ప్రభాతవార్త :
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్, కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జాక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ, కంప్యూటర్‌సైన్స్ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్నటువంటి జి.మధుమోహన్ లాల్ అకస్మాత్తుగా మరణించడంపట్ల విచారం వ్యక్తం చేస్తూ కెయుసీటీఏ జాక్ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు అధ్యక్షతన సంతాప సమావేశం ఏర్పాటు చేసి నివాళులర్పిస్తూ గత 20సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తూ అకస్మాత్తుగా మరణించడం వలన అతని కుటుంబం ఎటువంటి ప్రయోజనాలు లేకుండా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఈవిధగా అతను మధ్యంతరంగా మరణించడం వలన ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి 20లక్షల రూపాయలను సహాయంగా అందిస్తూ వారి కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఈసంతాప సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అని తెలిపారు.

# యూనివర్శిటీ పీజీ కళాశాలలో మొక్కలు నాటిన అధ్యాపకులు



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24
ప్రభాతవార్త :
కేటీఆర్ జన్మదినం సందర్భంగా యూనివర్శిటీ పీజీ కాలేజీలో అధ్యాపకులు విద్యార్థులు మొక్కలు నాటారు. యూనివర్శిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ మాట్లాడుతూ మొక్కను మనం బ్రతికిస్తే ఆ చెట్టు మన వృక్షమై మానవ సమాజాన్ని బ్రతికిస్తుందని అందుకనే యువత ఏదో సందర్భంలో మొక్కలు విరివిగా నాటాలని దానివల్ల యువత తనకు తెలియకుండానే తెలువకుండానే ఒక సామాజిక సేవ చేసినట్టు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, డా.రాజు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేప పిల్లలకు బదులుగా నగదు జమ చేయాలి

## - మత్స్యకారుల డిమాండ్



పరకాల, జూలై 24, ప్రభాతవార్త
మత్స్య కారులకు ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆ సంఘం పరకాల మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి బొజ్జం స్వామి, మారే కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల మంజుల, గోల్కొండ హిమబిందు, కుక్కల సరోజన, శ్యామల, ఎం.బిక్షపతి, అశోక్, పరుషురాములు, యాదగిరి, రమేష్, కిరణ్, వేణు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. సోమవారం తెలంగాణలో ఉద్యమంలో వదం తొక్కి, రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ అండ్ పురపాలక, పరిశ్రమల శాఖా మంత్రిగా తన మార్క్ చూపిస్తూ, దేశం హర్షించే నేతగా రాష్ట్రం మెచ్చిన నాయకునిగా, జన నీరాజనాలు అందుకుంటున్న తండ్రికి తనయుడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

0401 రైటప్: మొక్కను నాటుతున్న దృశ్యం

**మున్సిపల్ ఆధ్వర్యంలో..**

ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్లకుంట్ల తారకరామావరావు జన్మదిన వేడుకలు నర్సంపేట మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో రామసీతాఫలం చెట్టు నాటారు. అనంతరం పాలకవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో మాతృభూమ చారిటబుల్ అనాథ ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ చేసే నోట్ పుస్తకాలను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మునుముల రాజు, కౌన్సిలర్లు దేవోజు తిరుమల, సదానందం జుర్రు రాజు, శీలం రాంబాబు, దార్ల రమాదేవి, గోలియా నాయక్, ఎండిపాషా, గందె రజిత చంద్రమౌళి, రుద్ర మల్లీశ్వరి, ఓం ప్రకాష్, వేల్పుగొండ పద్మ రాజు, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు నల్ల భారతి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ అండ్ పురపాలక, పరిశ్రమల శాఖా మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా ప్రతినిధులు మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులలో కలిసి కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, జడ్పీటీసీ సరోజ హరికిషన్, ప్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ప్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సంగని సారయ్య, తాటిపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భక్షపతి, సర్పంచ్‌లు గరికపాటి హనుమంతరావు, రెడ్లవాడన ఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య, ఇందునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

రాష్ట్ర ఐటి పురపాలక శాఖామంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి పత్తినాయక్, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ అద్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపిలు జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, మండల కోఆప్షన్ ఎండి.గఫర్, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, యువ నాయకుడు కందికృష్ణ చైతన్య, శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల మల్లయ్య, గోనె రమేష్, తాటి రాంబాబు, తదితరులు ఉన్నారు.



**ఖానాపురంలో..**

రాష్ట్ర ఐటి పురపాలక శాఖమంత్రి కేటిఆర్ జన్మది వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేటిఆర్ ఐటి రంగాన్ని మరింత ముందుకు తీసుకెళుతూ అన్ని రంగాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

ఐటి శాఖ మాత్యులు కేటార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అక్కల్‌చెడ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి: ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త



అభివృద్ధిలో వెనుకబడిన అక్కల్‌చెడ గ్రామానికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాదావత్ రామ్లావీరు మాజీ ఉపసర్పంచ్ బాదావత్ రవితేజ, బిఎస్‌పి పార్టీ వార్డు సభ్యుడు పడిదెం అనిల్‌తో పాటు మరో పది కుటుంబాలు మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్‌లో ఉన్న వీరంతా బిఆర్ఎస్ పార్టీలోకి రావడం శుభ పరిణామమన్నారు. గ్రామంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. గత పాలకులు కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసమే వాడుకున్నారన్నారు. అలాంటి అవకాశ వాద పార్టీలను సాగనంపాలన్నారు. కార్యక్రమంలో జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రైతుబందు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, కంది కృష్ణచైతన్య, భూక్య కిషన్, కోరె రమేష్, యూత్ అధ్యక్షుడు బాదావత్ రవి, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరింది. గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే మా డిమాండ్స్‌ను పరష్కరించాలని చెప్పారు. ఈ నెల 27న ఛలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని చెప్పారు. సర్కిల్ వచ్చే వరకు సమ్మె విరమించేది లేదు సర్కిల్ రావాలి పనికి పోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిలు, చిలకలపల్లి వీరస్వామి, కారోబార్ శ్రీనివాస్, పాషా, గజ్జల శివరాజు, గుగులోతు రవి కిషోర్, రాజు, రవి, సతీష్, రథకృష్ణ, మధరు మోహన్, భాస్కర్, బరలన రాజు, యాకయ్య, హైమా యాగలక్ష్మి, స్వరూప, ఏపేంద్ర, లక్ష్మి, సుజాత, రాధిక, కళ, సబిత, లచ్చమ్మ, సూరమ్మ, రామ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక

నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త



నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ బొల్లెబోయిన రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,బొల్లెబోయిన రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, నెక్కొండ మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, సూరిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు మందుల కవిరాజు, పోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురం ఉపాధ్యాయురాలికి ఉత్తమ అవార్డు



చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మాదంశెట్టి జయశ్రీ జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయురాలుగా ఎంపికైంది. ఈ మేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమను పురస్కరించుకొని ఈ అవార్డు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా గౌరవ అద్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గొడుగు శ్రీనివాస్, తంగళ్లపెల్లి రమణయ్యలు తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యాయురాలుని ఘనంగా సన్మానించారు. ఇందులో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవియన్‌రెడ్డి, పాత్రికేయులు భాస్కర యోగి, రాష్ట్ర కార్యదర్శి సురేష్, ఎంఇవో రత్నమాల, సత్యనారాయణలు ఉపాధ్యాయురాలును సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని బాలాజీ రావు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒకరు చొప్పున ఎంపిక చేసి అవార్డులు అందిస్తున్నామన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తిని వెంకటరమణ, ఉప్పుల సతీష్, మండల గౌరవ అధ్యక్షులు పర్వత రమణారావు, కానుగుల ఎల్లయ్య, ఆమంచ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ఎస్ఐగా పరమేష్




దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త

దుగ్గొండి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా సోమవారం జక్కుల పరమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ నవీన్‌కుమార్ ఐనవోలుకు బదిలీ అవడంతో వి.ఆర్ నుంచి పరమేష్ దుగ్గొండికి వచ్చారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీఎం చిత్రపటానికి వీఆర్ఏల పాలాభిషేకం

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రప టానికి వీఆర్ఏలు సోమవారం పాలాభి షేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నటువంటి 20555 మంది వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేగాక వీఆర్ఏ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తామన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం పే స్కేల్‌కు సంబందించిన జీవో విడుదల కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ శీలం రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఇందులో వీఆర్ఏల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజులపాటి అశోక్, జెఎసి జిల్లా ప్రచార కార్య దర్శి బాషబోయిన ప్రభాకర్, శివకోటి, రాజశేఖర్, కృష్ణప్రసాద్, స్రవంతి, శోభారాణి, రమేష్, నర్సింహస్వామి, సునిల్,పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

రూ.3 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు గౌరవ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఇక వరంలా మారింది అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ్ ఎల్‌వోసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. తెల్ల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. అందులో భాగంగా సోమవారం నర్సంపేట పట్టణం 12వ వార్డుకు చెందిన మాడిశెట్టి స్వర్ణలతకి 1 లక్ష 50 వేలు, అదేవిధంగా నర్సంపేట రూరల్ మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన గొడ్డేటి రాములుకి 1 లక్ష 50 వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించిన గౌరవ సీఎంకి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కౌన్సిలర్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం.. ప్రభుత్వ లక్ష్యం..

**-మండల వ్యాప్తంగా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు - పల్లెల్లోని రోడ్లన్ని పరిశుభ్రంగా ఉండాలి -ప్రజలకు అవగాహన కల్పించడానికి కార్యదర్శులు పనిచేయాలి -డీఎల్‌పీవో స్వరూపరాణి వెల్లడి**



**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని జిల్లా డీఎల్‌పీవో స్వరూపరాణి అన్నారు. తాడ్వాయి మండలంలోని మేడారం ఏరియా పరిధిలో నాలుగు గ్రామాలు పర్యటించారు. దామరవాయి, కామారం, తంబాపురం, నర్సాపురం, నార్లాపురం గ్రామాలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని కూలీలతో తొలగించేందుకు రెండు రోజులుగా పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో శ్రీధర్‌రావు పనులను పరిశీలించారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని అప్పుడే ప్రజలకు వ్యాధులు కలుగకుండా, దోమలు ప్రబలకుండా ఉంటాయన్నారు. ప్రజల ఆరోగ్యంగా ఉంటేనే ప్రభుత్వ పాలన కూడా మెరుగ్గా ఉంటుందని సూచించారు. వారం రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో రోడ్లపై పడిన గుంతలతో వర్షం నీరు నిలిచి దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. దోమలు ప్రబలకుండా దోమల మందు పిచికారి చేయించి రోడ్డుపై ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్‌ను చెల్లించేందుకు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకైతే చేపట్టిన పనులు బాగున్నాయని అన్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు కార్యదర్శులు కని చేయాలని, గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం వాళ్ళ బాధ్యత అని అన్నారు. లోటుపాట్లు ఏమైనా జరిగినట్లు అయితే నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం, దామరవాయి, కామారం, నార్లాపురం, తాడ్వాయి గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటిన తల్లిదండ్రులపై ఉన్న ప్రేమ..!

**-తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.4లక్షల విలువ గల నోట్ పుస్తకాల పంపిణీ**

**-ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన వీరపనేని డాంగే**



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నోటు పుస్తకాలను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ చల్వాయి పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో వీరపనేని రామదాసు, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ నాగజ్యోతి హాజరై నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ .. వీరపనేని డాంగే తన తల్లిదండ్రులపై ఉన్న తెలియజేస్తూ గోవిందరావుపేట, చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు రూ.4లక్షల విలువ గల 7200ల పుస్తకాలను వారి తల్లిదండ్రుల తృతీయ జ్ఞాపకార్థం పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కుమారులు ఈ విధంగా పాటుపడడం వారి తల్లిదండ్రులకు నిజమైనటువంటి గౌరవం ఇచ్చినట్లు అని కొనియాడారు. గత 8 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, అటువంటి కార్యక్రమాలు చేస్తూ డాంగే పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్వై గ్రామ సర్పంచ్ వీసం సమ్మయ్య, వార్డు మెంబర్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## కులీల చేత గ్రామాన్ని శుభ్రపరిచిన సర్పంచ్



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది 18 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న క్రమంలో గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే చిత్తడిగా మారింది. డ్రైనేజీలన్ని వ్యర్థాలతో గ్రామంలో బురదమయంగా మారింది. ఈ క్రమంలో రామన్నగూడెం గ్రామ సర్పంచ్ దొడ్డి కృష్ణ ప్రైవేటు కూలీలచే చెత్తను ఎత్తిస్తూ ట్రాక్టర్ సొంతంగా నడుపుకుంటూ గ్రామాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన వర్కింగ్ కమిటీ



**తాడ్వాయి,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు జన్మదినం సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు డ్యాగల సలేందర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. అనంతరం హారతహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు కోట సురేష్, బందెల తిరుపతి, తడక హరీష్, అప్పాజీ, రతన్, ఎల్.వెంకటేష్, దుబ్బాక శ్రీను, పెండ్యాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్దికసాయం



**వెంకటాపురం(నూగూరు),జూలై 24,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కుర్సం బాబురావు అనారోగ్యంతో మరణించాడు. అధిక వర్షాలు, వాగులు ఉప్పొంగడంతో వైద్యం సరైన సమయంలో తీసుకోకపోవడంతో అతను మరణించాడు అని ఐటిడిఎ నుంచి ఆర్ధికసాయం అందించాలని అధికారులు సిపార్సులు పంపగా ఐటిడిఎ పివో అంకిత్ దీనిపై స్పందించి ఆకుటుంబానికి ఇరవైఐదువేల రూపాయాల సాయాన్ని మంజూరు చేసారు. దానికి సంబందించిన చెక్కును మృతుని బార్య ముత్తమ్మకు సోమవారంనాడు అధికారులు అందజేశారు తమ పరిస్దితిని అర్దం చేసుకోని ఆర్దికసాయం అందించడం పట్ల కుటుంభసభ్యులు అనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని గ్రామస్తులకి సీజనల్ వ్యాదుల పట్ల అవగహన కల్పించి దోమతెరలు పంపిణీఅ చేశారు ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌వో అప్పయ్య, తాహశీల్దార్ అంటి నాగరాజు, జెడ్‌పిటీసి పాయం రమణ, సర్పంచ్ సోడి రాధ తదితరులు పాల్గోన్నారు.

## ముమ్మర వాహన తనీఖీలు

**వెంకటాపురం(నూగూరు),జూలై 24,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సూరవీడు గ్రామశివార్లో మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిపై సోమవారం నాడు ముమ్మర తనీఖీలు చేపట్టారు మవోయిస్టు వారోత్సవాలు ఉన్న నేపద్యంలో ప్రతి వాహనాన్ని క్షణ్ణంగా తనీఖీ చేసారు వాహదారుల వద్ద సరైన దృవపత్రాలు ఉన్నాయో లేవో పరిక్షించారు అనుమానిత వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు సరైన దృవపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు ఈకార్యక్రమంలో ఎస్సై కోప్పుల తిరుపతిరావు, సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గోన్నారు.

# ములుగు వార్త

## యువతకు ఐకాన్‌గా నిలిచిన యువనేత కేటీఆర్



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 47వ జన్మదిన వేడుకలను సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని కమ్మసంఘం కళ్యాణ మండలంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సూరపునేనిసాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా సూరపునేని సాయికుమార్, ఎంపీపీ శ్రీనివాస రెడ్డిలు మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేఉ్త రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పేరుగాంచిన పరిశ్రమలు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు కృషి చేసిన ఘనత, యూత్ ఐకాన్‌గా యువతకు ఆదర్శంగా నిలిచి భారీ స్థాయిలో ఉద్యోగ కల్పన కల్పించిన ఘనత యువనేత కేటీఆర్‌దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహానాయక్, గోవిందరావుపేట మీడియా కో.ఆర్డినేటర్ పృధ్వీరాజ్, ఊట్ల ఎంపీటీసీ వెలిశాల స్వరూప, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, ఎంపీ జాబర్ మండల కో.ఆప్షన్ సభ్యుడు, సర్పంచ్‌ల ఫోరం గోవిందరావుపేట మండల అధ్యక్షులు మోహన్‌రాథోడ్, మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దూడపాక రాజేందర్, ప్రసాద కార్యదర్శి లౌడియ గణేష్‌లాల్, తొలి మలిదశ ఉద్యమ కారుడు గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, ఉద్యమకారులు జాలిపత్ర రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి కల్వకుంట తారక రామారావు 47వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జాజ చంద్రం, పుల్లూరు గౌరమ్మ, గౌరబోయిన నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, పూర్వ అధ్యక్షులు ముంద్రాతి రాజశ్రీ, బండారి చంద్రయ్య, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ డ్యాల సలేందర్, సీనియర్ నాయకులు పత్తి గోపాల్‌రెడ్డి, నూశెట్టి రమేష్, జైపాల్‌రెడ్డి, మంకిడి నరసయ్య, రజనీకర్‌రెడ్డి, సల్లూరి లక్ష్మణ్, తాటి రామ్‌చందర్, వసంతరావు, గ్రామకమిటీ అధ్యక్షులు, విక్రమ్, శేఖగిరి, సోషల్ మీడియా అధ్యక్షులు బందెల తిరుపతి, యూత్ నాయకులు లంజపెల్లి వెంకటేష్, మైపాల్‌రెడ్డి, ముంద్రాతి శ్రీను, సాంబయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసీ బందు నిధుల మంజూరుకై వినతి



**వెంకటాపురం(నూగూరు) జూలై 24,ప్రభాతవార్త:**
భద్రాద్రి కోత్తగూడెంకు నూతనంగా బదీలిపై నూతనంగా వచ్చిన కలెక్టర్ ప్రయాంక అలాను మాజీ ఖమ్మం ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ భద్రాచలం నియోజక ఇంచార్జ్ బాలసాని లక్ష్మీనారయణ సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా అమెతో భద్రాచలం నియోజకవర్గ సమస్యలను అమె దృష్టికి తీసుకువెళ్ళారు పలు అంశాలను అమెతో చర్చించిన అయన నియోజకవర్గంలో బిసి బంధుకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అమె త్వరలోనే సమస్యల పరిష్కరానికి కృషిచేసాను అని బీసి బంధు నిధులుకూడా మంజూరు చేస్తాం అని తెలిపారు ఈకార్యక్రమంలో అయన వెంట మండల అద్యక్షుడు గంపా రాంబాబు ఉన్నారు.

## కెసిఆర్ డబల్ బెడ్రూమ్స్ కల్లు గుడాలు ఎక్కడా..

**కల్లు గుడాలు మేకపోతులతో బిజెపి నిరసన**
**డబుల్ బెడ్రూమ్స్ తో తూర్పు ప్రజలను మోసం**
**మోస పోతున్న వారిలో పాత్రికేయులు సైతం**
**బ్లాక్ మెయిల్ రాజకీయానికి రోజులు దగ్గర పడ్డాయి**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ జూలై 24 ప్రభాతవార్త:**
డబల్ బెడ్రూమ్స్ ప్రారంభానికి వరంగల్‌కు వచ్చి కల్లు గుడాలతో దావత్ చేసుకుందాం అని ఏతులు చెప్పిన కెసిఆర్ ఎక్కడా దాక్కున్నావ్ అని వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు ప్రశ్నించారు. సోమవారం వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజక వర్గంలో జిల్లా బాధ్యులు అధ్యక్షతన మేక పోతుల ర్యాలీతో పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల మెనిఫేస్టోలో పొందుపరిచిన హామీలను పక్కనపెట్టి ప్రతి ఇంటికి మూడు లక్షల రూపాయలు అంటూ కొత్త బిచ్చగానిలా అవతారం ఎత్తాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 4లక్షల ఇండ్లకు నిదులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించిందని అన్నారు. డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లపేరుతో తూర్పు ప్రజలను మోసం చేసింది చాలక తూర్పులో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే నరేందర్ డబల్ బెడ్రూమ్స్ ప్రారంభానికి కెసిఆర్‌ను తీసుకు వస్తావా లేక నువ్ వస్తావా అని సవాల్ విసిరాడు. రెండు దఫాలుగా బిఆర్ఎస్‌ను గెలిపిస్తే తూర్పులో చేసిన అబివృద్ధిపై ప్రజలకు సమాదానం చెప్పాలని ఇంకా ఎన్నిసార్లు గెలిపించి ప్రజలు మోసపోవలని ప్రశ్నించాడు. దూపకుంటలలోని డబుల్ బెడ్రూమ్స్ ను నువ్ ప్రారంభించలేదు నువ్ పంచనూ లేవని కెసిఆర్ కెటిఆర్ బర్త్‌డేలపై ఉన్న సోయి తూర్పు ప్రజలపై లేదని అన్నారు. అంతగనం దొరల భక్తి ఉంటే కెసిఆర్ ఇంట్లో ఊడిగం చేసుకోవాలని తూర్పు ప్రజలు అభివృద్ధి చేసే ఎమ్మెల్యేనే గెలిపించు కుంటారని అన్నారు. కబ్జాలు కబ్జాదారులకు వత్తాసు పలుకుడెందుకు దొరల కాల్ల దగ్గర మోకరిల్లే నీకు మూడువేల కోట్లతో అభివృద్ధి చేశామని బ్రోకర్ ముచ్చట్లు చెప్పడం సరిపోయిందని అన్నారు.

**జర్నలిస్టులను మోసం చేస్తున్నావ్:**
డబుల్ బెడ్రూమ్స్ పేరుతో ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాసే మీడియా సోదరులను కూడా మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అక్రమాలను చేయని అభివృద్ధిపై వార్తలు రాయకుండా డబుల్ బెడ్రూమ్స్ ను అడ్డం పెట్టుకుని పాత్రికేయులను సైతం బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోక పోతే రాష్ట్రంలోని పేదలకు డబల్ బెడ్రూమ్స్ వచ్చేవని అన్నారు. ఈ సారి రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రాష్ట్ర ప్రజలకు అప్పుల కుప్పలు అక్రమాలు మాత్రమే మిగులుతాయని దొరల పాలనను జైలుకు పంపాలంటే అభివృద్ధ చేసే బిజెపికి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, పెసరు విజయ చందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, చీటూరి అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల వమ్మిరెడ్డి, బిజెపి శ్రేణులు బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, అచ్చ విద్యాసాగర్, వన్నాల వెంకట రమణ, కార్పోరేటర్ జలగం అనిత రంజిత్, మల్లాడి తిరుపతి రెడ్డి, బండి సాంబయ్య యాదవ్, బన్న ప్రభాకర్, నియోజవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, ఆదెపు వెంకటేశ్వర్లు జిల్లా పతాదికారులు డివిజన్ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం

**కాళోజి కళాక్షేత్ర నిర్మాణంపై సీఎం ప్రత్యేక దృష్టి**
**ఎమ్మెల్సీ దేశపతి, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్**



**ప్రభాతవార్త- హన్మకొండ:**
కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం ఉండాలని, కాళోజి కళాక్షేత్రం నిర్మాణంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులపై కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజి ప్రాముఖ్యత, విశిష్టత చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి మాట్లాడుతూ కాళోజి రచనలు, పుస్తకాలు, వస్తువుల ప్రత్యేకంగా పొందుపరచాలని సూచించారు. కాళోజి జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ రూపొందించిన ప్రదర్శించాలని అన్నారు. కాళాక్షేత్రం నిర్మాణంలో సైతం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆడోటోరియం నిర్మాణంలో అత్యుతన్న ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కాళోజి విగ్రహం చిత్ర మాలికలను ప్రత్యేక స్థానాలకు కేటాయించాలని సూచించారు. కాళోజి కళాక్షేత్రంలో కాళోజి ఫౌండేషన్, కవి సమ్మేళనాల నిర్మాణకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మండలి సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, కూడా సీపీవో అజిత్‌రెడ్డి, డీఈఈ రఘునందన్‌రావు, కాళోజి ఫౌండేషన్ సభ్యులు రామశాస్త్రీ, శ్రీనివాస్‌రావు, విద్యార్థి అశోక్, నిర్మాణ బాధ్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన సంబరాలు



**ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ సుధీర్**

**భీమదేవరపల్లి జూలై 24 ప్రభాతవార్త:**
కేటీఆర్ జన్మదిన సంబరాలు బిఆర్ఎస్ కార్యకర్తలు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ సుధీర్ పాల్గొని కేక్ కట్ చేసి తీపి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర ఆశా కిరణం తెలంగాణ రాష్ట్ర యువకులకు ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల ను ఆదుకునే దయా గుణం కలిగిన రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వంగ రవి, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జిల్లా ఎంపీటీసీల సఘం అధ్యక్షులు మండల సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫుద్దీన్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడాగుల కొమురయ్య, ఎంపీటీసీ లు అప్పని పద్మా బిక్షపతి, బొల్లంపల్లి రమేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నవాబ్ పాషా మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్పూరి ప్రభాకర్ మండల యూత్ కార్యదర్శి గుడికందుల రాజు, ముల్కనూర్ యువ గ్రామ శాఖ అధ్యక్షులు గుడి కందల పూర్ణచందర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఐనవోలు'లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మల్లన్న సన్నిధిలో పూజలు నిర్వహించిన మార్నేని దంపతులు**



**ఐనవోలు, జూలై 24, ప్రభాతవార్త**
రాష్ట్ర ఐటీ,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ఆవరణంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి కేటీఆర్ జన మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి దంపతులు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మంత్రి కేటీఆర్ పేరుపై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న ఆశీస్సులతోనిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో కేటీఆర్ వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర ్పంచ్ అద్దగుడి సతీష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లకొండ సురేష్, మాజీ సర్పంచ్ ఆదెపు దయాకర్, వార్డు మెంబర్ మహేందర్, సింగారపు రాజు, వరమేష్, ఆలయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా టమాట బుట్టలను పంపిణి చేసిన రాజనాల

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఏ కార్యక్రమమైన వినూత్న రీతిలో చేయగల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఐటి మున్సిపల్ శాఖ మంత్రి తారక రామారావు 47వ జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో వినూత్న రీతిలో పేదవారికి అందని ద్రాక్షగా మారిన టమాట బుట్టలను పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



## తూర్పులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అభిమానులు, కార్యకర్తలతో చిందేసిన ఎమ్మెల్యే నరేందర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఓసిటీ మైదానంలో నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఎంతో ఉత్సాహంగా చిందులు వేశారు. మంత్రి కేటీఆర్ అంటే ఎమ్మెల్యే నరేందర్‌కు ఎనలేని అభిమానం ప్రతి ఏటా తూర్పులో ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో వేడుకలు జరుగుతుంటాయి.

ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12గంటలకు అటు జోరు వాన ఇటు బాంబుల మోత మధ్య కార్పొరేటర్లు అభిమానులు, కార్యకర్తల నడుమ భారీ కేక్‌ను కట్ చేసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే నరేందర్ తన అభిమానాన్ని చాటుకున్నారు.

## కమలాపూర్ ఎస్సైగా సీమ ఫర్హీన్ బాధ్యతలు

**కమలాపూర్ జూలై 24 ప్రభాతవార్త:**
కమలాపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా సీమ ఫర్హీన్‌కు సోమవారం స్థానిక సిఐ సంజీవ్ బాధ్యతలు అప్పజెప్పారు. గత కొన్ని నెలలుగా కమలాపూర్‌లో పనిచేస్తున్న ఎస్సై వరణ్ నర్సంపేటకు బదిలై వెళ్లారు. వరంగల్ కమీషనరేట్ పరిదిలో విఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సీమ ఫర్హీన్ బదిలీ అయ్యారు. సోమవారం ఎస్సైకి బాధ్యతలు అప్పజెప్పిన సిఐ సంజీవ్ తగ పరిధిలోని గ్రామాల వివరాలు తెలియజేశారు.

# ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమీషనర్

### ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వదుదన

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బషా

### వర్షాల నేపథ్యంలో 5 రోజులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** ప్రజావాణిలో ప్రజలు విన్నవించుకున్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాజ్యం వహించకూడదని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు సమర్ధవంతంగా పనిచేశారని కిలాబిచ్చిన కమీషనర్ మరో ఐదు రోజులు భారీ వర్ష సూచనలు ఉన్నాయన్న వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదే స్ఫూర్తిని కొనసాగించాలని, పన్ను వసూళ్లలో వేగం పెరగాలని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు. అనంతరం స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 18, ప్రాపర్టీ టాక్స్ రెవిన్యూ 11, వాటర్ 1, హెల్త్ అండ్ శానిజేషన్ 8 మొత్తం 85గా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అందనపు కమీషనర్ అనిసూర్ రషీద్, ఆర్‌ఎఫ్‌వో పాపయ్య, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు, సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో. శ్రీనివాసరావు, డిఎఫ్‌వో. శంకర్‌లింగం, డిప్యూటి కమీషనర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, జోనా తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### పోచమ్మమైదాన్ జంక్షన్‌లో ధర్నా చేపట్టిన బిజెపి నాయకులు

### కల్లు గూడాలతో నిరసన కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి జిల్లా నాయకులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు కేంద్రమంత్రి వర్యులు కిషన్‌రెడ్డి తెలంగాణలోని నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇవ్వాలని ప్రతి జిల్లాలో ధర్నాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పోచమ్మమైదాన్ జంక్షన్‌లోని పెట్రోల్ పంప్ వద్ద వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన డబూల్‌బెడ్‌రూమ్ అర్జీ దారులతో ధర్నా చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో- ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రవెల్లి ప్రదీప్‌రావు, బిజెపి జిల్లా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో తెచ్చుకున్నామే తప్ప ఒక కుటుంబంతో కాదని, తొమ్మిదేళ్ళుగా బంగారు తెలంగాణ కోసం కేటిఆర్ మాయ మాటలు నమ్మి ఓటేసిన ప్రజలు మోసపోతూనే ఉన్నారని, వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని ఆయన తెలిపారు. కల్వకుంట్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం సమస్యలతో పాటు అప్పుల తెలంగాణగా మారిందని రాష్ట్రంలో ఎక్కడ చూసిన మధ్యం దుకాణాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని ముఖ్యంగా దరణితో మొదలుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్షల్లో కూడా అవినీతిమయం చేశారని మండిపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి అని, ఎస్టీలకు ఇస్తా అన్న గిరిజన బంధు, బీసీలకు ఇస్తాం అన్న బీసీ బంధు అన్ని కూడా ఓట్ల కోసమే అమలు చేయలేని హామీలను చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రం వచ్చిన నాడు 74 వేల కోట్ల అప్పు ఉంటే నేడు అది కాస్తా 5లక్షల కోట్ల అప్పైందని ఇప్పుడే పుట్టిన పసిబిడ్డ మీద కూడా ఒక లక్ష 20వేల అప్పు చేశారని ఘాటుగా విమర్శించారు. ఇకనైనా నమ్మి ఓటేసిన ప్రజల రుణం తీర్చుకొని ఇచ్చిన హామీలను నెరవెర్చమని కేసిఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వం నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇస్తామన్న హామీని అమలు చేయ్యకపోవడాన్ని నిరసిస్తూ పోచమ్మమైదాన్ జంక్షన్‌లో కల్లుగుడాలు పారబోసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ బిజెపి జిల్లా ప్రతినిధులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, మాజీ అధ్యక్షులు బిజెపి సీనియర్ జిల్లా నాయకులు యువమోర్చా నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లకు ఆహ్వానం

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా,భైరి ప్రభాకర్



**వరంగల్ జూలై24 ప్రభాతవార్త:** వరంగల్ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్లు అనంతరం మిగిలిన సీట్లకు ఆహ్వానం కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా,భైరి ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ 12 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ 47 సీట్లు, అప్లై చేసుకోవడానికి అవకాశం ఉందని అర్హులైన విధ్యార్థులు ఆన్‌లైన్లో 27.7.23 లోపు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ధరఖాస్తు చేసుకున్న విధ్యార్థులకు రిజర్వేషన్ ప్రకారం 28.7.23రోజున సీట్లు కెటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిభందనల మేరకు అన్నిరకాల సర్టిఫికెట్లతో 28.7.23 రోజున ఉదయం 9:30 వరకు కళాశాలలో హాజరు కావాలని రాని వారికోలను పదవ తరగతి మార్కుల ప్రకారం సీట్లను కెటాయించడం జరుగుతుందని అన్నారు.

## అభిమాని పిలిచే..కొండా కదలి వచ్చే..

### ఆహ్వానాన్ని మన్నించిన కొండా మురళీధర్‌రావు



గజమాలతో స్వాగతం పలికిన అభిమాని

**వరంగల్ జూలై24 ప్రభాతవార్త:** ఆప్యాయంగా పిలిచిన అభిమాని ఇంటికి మాజీ ఎమ్మెల్సీ కోండా మురళీధర్ రావు సోమవారం సందర్శించి అభిమాని ఇంట్లో అతని హృధయంలో సంతోషాన్ని నింపారు. వరంగల్ తూర్పు 33వ డివిజన్ శాంతి నగర్‌లో ఉంటున్న కోడెం శివ ప్రసాద్ ఇటు కాంగ్రెస్ అటు కోండా దంపతులకు వీరాభిమానిగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాడు. ఇటీవల కొండా మురళీధర్ రావును తన ఇంటికి రావాలని అహ్వానించగా తప్పకుండా వస్తానని మాటిచ్చిన కొండా మురళీధర్ రావు సోమవారం తనే సమాచారం ఇచ్చి ఇంటికి రావడం ఎంతో సంతోషంగా ఉందని అది మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. నా వాల్లు అనుకున్న ప్రతి ఒక్క అభిమానికి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటారని ఆయనకు సమర్పించిన ఘుజమాలను తనతో కలిసి స్వీకరించడం జీవితకాలం గుర్తు ఉంటుందని తన సంతోషాన్ని వ్యక్త పరిచారు. కొండా దంపతులపై ఉన్న అభిమానం కొంగ్రెస్‌పై ఉన్న ప్రేమ ఎప్పటికీ మరవలేనని ఈ సంధర్బంగా ఆయన వివరించాడు.

## గ్రామ పంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

### కెటిఆర్ చిత్ర పటానికి వినతి పత్రం అందజేత



**హసన్‌పర్తి జూలై24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఐటి పురపాలక మంత్రి వర్యులు కల్వకుంట్ల రామారావు జన్మ దిన వేడుకల సంధర్బంగా ఆయన చిత్ర పటానికి వినతి పత్రం అందజేసి గ్రామ పంచాయితీ కార్మికులు వినూత్న నిరసన చేశారు. ఈ సంధర్బంగా గ్రామ పంచాయితీ కార్మికులు నాయకులు చాతల్ల సదానందం మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులు గత 19 రోజులుగా తమ హక్కుల సాధనకై నిరసనలు ధీక్షలు చేపడుతుంటే పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. గ్రామ పంచాయతి సిబ్బంది చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని వారికి న్యాయపరమైన వేతనాలు అందించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించనిచో నిరసన దీక్షలు ఉద్రిక్తం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**హసన్‌పర్తి జూలై24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఐటి పురపాలక మంత్రి వర్యులు కల్వకుంట్ల రామారావు జన్మ దిన వేడుకలు బిఆర్ఎస్ నాయలు పిట్టల కుమారస్వామి, పోతరాజు ప్రభాకర్, చిన్న స్వామి ఆద్వర్యంలో స్థానిక శావాలయంలో పూజలు నిర్వహించి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రి వర్యులు కెటిఆర్ రాష్ట్ర యువత నిరుధ్యోగం నుండి కాపాడుటకు ప్రపంచ దేశాల నుండి ఎన్నో ఐటి కంపెనీలు తెచ్చాడని అన్నారు. రాష్ట్ర యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే కల్వకుంట్ల రామారావు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రపంచ దేశాలకు ఆధర్శం కావాలంటే కెటిఆర్ లాంటి యువ నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందని ఇది యావత్తు రాష్ట్ర ప్రజలు కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో జడిటిసి సునీత, ఎంపిపి సునీత, బిఆర్ఎస్ నాయకులు దుర్గా ప్రసాద్. నాగరాజు, జన్ను కిషన్, గరిగె మురళి, మేకల శోభన్ బాబు, వెటిగేటి రాజిరెడ్డి, శ్రీనివాస్ ఏరుకొండ దీకోండ బిక్షపతి, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేట ఎసిపిని కలిసిన బిఎన్ఆర్‌కెఎస్ నాయకులు

**మామునూర్ జూలై24 ప్రభాతవార్త:** కాజీపేట ఎసిపి డెవిడ్ రాజ్ నూతనంగా భాధ్యతలు చేపట్టిన సంధన్బంగా బిఎన్ఆర్‌కెఎస్ కార్మిక సంఘం నాయకులు సోమవారం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంచార్జి వేముల కొండ సంపత్ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా వారు తాము అనభవిస్తున్న సమస్యలు వివరించి పరిష్కారానకి తమ వంతు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూల నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అఈమొద్దీన్, డివిజన్ అద్యక్షులు గొల్లైన నరెందర్, పరుశరాములు తదితర కార్మికులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* ప్రజావాణిలో బాధితుల సమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రఘునాథపల్లి మండలం మంగళబండ తండాకు చెందిన రొయ్యల యాదగిరి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని కాపాడాల్సిందిగా దుంపల సంపత్ దరఖాస్తు చేశారన్నారు. జనగామ పట్టణంలోని దుర్గానగర్ కాలనీ సీసీరోడ్డు డ్రైనేజీ పనులు చేయాల్సింది కాలనీసవారులు శ్రీనివాస్ తదితరులు కోరారు. వడ్లకొండ గ్రామానికి చెందిన గద్దం చంద్రయ్య తాను గత నాలుగేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నందున వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వెంకిర్యాల గ్రామానికి చెందిన తల్లం బుచ్చిరాములు తండ్రి కృష్ణమూర్తి, శ్రీహరి తదితరుల మధ్య వారసత్వ భూసమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతుబంధు నిలిపివేయాలని దరఖాస్తు చేశారు. దేవరుప్పుల మండలం బంజర గ్రామానికిచెందిన పట్టూరి కోటయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. చెన్నూరు గ్రామానికిచెందిన చేలూరి అంజయ్య పట్టేదారు పాసుపుస్తకం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తదితర సమస్యలపై జిల్లా వ్యాప్తదంగా రెవెన్యూకు సంబంధించి 31 దరఖాస్తులు రాగా, డీఆర్‌డీవోకు సంబంధించి 12, డీసీవోకు రెండు, జడ్పీ సీఈవోకు ఒకటి, డీపీవోకు నాలుగు మొత్తం 50 వివిధ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశాలుజారీచేసినట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, సుహాసిని, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీసీఈవో వసంత, డీపీవో రంగాచారి, సీపీఓ ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, ఏతేశాం అలీ పాల్గొన్నారు.

# కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా బుగులు వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేకపూజలు



*చిల్పూర్, జూలై 24 (ప్రభాతవార్త :* బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని చిల్పూర్ మండలం చిల్పూరు గుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దేవాలయ చైర్మన్‌పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కేటీఆర్ బర్త్‌డే కేక్ కట్‌చేసి కేటీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కేసీఆర్ తనయుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా తనదైన శైలిలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రిగా నూతన ఒరవడితో దేశ విదేశాలను పర్యటించి పారిశ్రామిక రంగంలో అదేవిధగా ఐటీ రంగంలో అనేక పెట్టుబడులను విదేశాల నుంచి తీసుకవచ్చి అనేక ఐటీ కంపెనీల స్థాపనకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా తయారు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకటి రవీందర్, మండల మాజీ అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, నాయకులు ఆకుల కుమార్, గుట్ట మాజీచైర్మనన మూల నాగరాజు, మార్కెట్ డైరెక్టరన శ్యాంసుందర్‌రెడ్డి, రంగు హరీష్, బత్తుల రాజన్‌బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డబుల్‌బెడ్‌రూం

# ఇండ్లు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా



*జనగామ టౌన్, జూలై 24 (ప్రభాతవార్త :* బీజేపీ ఆధ్వర్యంలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్‌పార్టీ నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు దండుకుని ఎన్నికల అనంతరం నిరుపేదలను మోసం చేశారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలను నిరుపేదలుగానే మిగిలిపోయారని కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రం వేలకోట్లకు పడగలెత్తారని, రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇచ్చేంత వరకు బీజేపీ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుందని, ఎన్నికల్లోపల టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకపోతే 2023ఎన్నికల తరువాత బీజేపీ అధికారంలోకి వస్తుందని, బీజేపీ ఆధ్వర్యంలోనిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కె.పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పకేవీఎల్ఎన్.రెడ్డి, సరికొండ విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, లేగ రామ్మోహన్‌రెడ్డి, మాదాసు వెంకటేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, శివరాజ్‌యాదవ్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, కొంతం శ్రీనివాస్, యుగంధర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్లు బల్ల శ్రీనివాస్, అంజిరెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, గుజ్జుల నారాయణ, మైపాల్, భాష వివిధ మండలాల అధ్యక్షులు, మహిళా మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో చే పాఠ్యప్రణాళికల పుస్తకాల ఆవిష్కరణ

*జనగామ టౌన్, జూలై 24 (ప్రభాతవార్త :* జనగామ జిల్లా నేషనల్ టెక్స్‌బుక్ గోదాములో సోమవారం జిల్లా విదాయశాఖ అధికారి కె.రాము చేతుల మీదుగా జనగామ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చదివే పిల్లలందరికి ఉచిత వర్క్‌బుక్స్, పిల్లలకు బోధించే టీచర్లకు హ్యాండ్‌బుక్స్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులు తెలుగు, గణితము, ఆంగ్లము పాఠ్యప్రణాళికల బుక్కులతోపాటు పిల్లలో అభ్యసనము పెంపొందించేందుకు గాను వర్క్‌బుక్స్ ఎంతో ఉపయోగకరమని ఆయన సూచించారు. అనంతరం స్థానిక వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వర్క్‌బుక్స్‌ను డీఈవో రాము అందచేశారు. కార్యక్రమంలో జనగామ మండల నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా టెక్స్‌బుక్స్ మేనేజర్ సంపత్, హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు స్థానిక కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీ నాగరాజు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



# వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన ఏర్పాట్లు

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్



*జనగామ టౌన్, జూలై 24 (ప్రభాతవార్త :* కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నియంత్రణ కొరకై జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల నియంత్రణకోసం జిల్లాలోని 16ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించడం అత్యవసర మందులు పంపిణీ మెడికల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ప్రత్యేక బృందాలు ఇంటింటికి జ్వరం సర్వే నిర్వహించి పరీక్షలు చేయడం ద్వారా జిల్లాలో జ్వరాలు ఇతర వ్యాధులను నియంత్రించడం జరుగుతుంద న్నారు. గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాక సూపర్‌వైజ్లు, ఆశ, ఏఎన్ఎంలతో 441 ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారని, ఇప్పటివరకు 47,141 ఇండ్లు సర్వే చేయగా 933మంది జ్వరాల బారిన పడిన వారిని గుర్తించడం జరిగిందన్నారు. వారికి తగిన జాగ్రత్తలు సూచనలు ఇస్తూ మందులు, మెడికల్ కిట్స్ పంపిణీ చేశామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. అదేవిధంగా ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా దోమల పెరుగుదల అరికట్టడం కోసం ప్రజలందరు సహకరించాలని కోరారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఆర్‌డీటీ కిట్స్ సప్లయ్ చేయడం జరుగుతుందని, జిల్లాలో జ్వరంతో బాధపడుతున్న వారిని రక్తపరీక్షల నిమిత్తం తెలంగాణ హబ్‌కు పంపించడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి వైద్యపరీక్షలు ప్రత్యేక బృందాల నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా గుడివంశీధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

*లింగాలఘణపురం, జూలై 24 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా భారాస రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీడికల్‌గ్రామంలోని శ్రీవీరాచల జీడికంటి రామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులతో కలిసి కేక్ కట్‌చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గుమ్మడవెల్లి గ్రామంలో కేసీఆర్ పల్లెప్రకృతి వనంలో గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్, స్థానిక సర్పంచ్ పరకాల రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపి, సర్పంచ్‌లు ఉంగరాల శ్రీధర్, పాక్స్ వైస్‌చైర్మన్ చౌదరపల్లి విజయ భాస్కర్, పాక్స్ డైరెక్టర్లు గుర్రం బాలరాజు,



వేముల కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు మార్పు శ్రీనివాస్‌రెడ్డి, రామబ్రహ్మం, సంగిరాజు, శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీనివాస్, స్థానిక ఉపసర్పంచ్ శనిగరం నరేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు బీరం లక్ష్మారెడ్డి, ధర్మకర్తలుకొత్తకొండ గోవర్ధన్, కామిడి రాజవేఖర్, నవాబుపేట కోదండ రామస్వామి వర్కింగ్ చైర్మన్ తీగల శ్రీనివాస్, జిల్లా నాయకులు అంతగల్ల రామచందర్, బోయిని రాజు, కాటం కుమారస్వామి, సురేందర్‌రెడ్డి, జెగ్గ ఆనంద్, ప్రభాకర్‌రెడ్డి, ముత్తినేని ఉపేందర్, బొల్లంపల్లి మహేందర్, గండి శ్రీనివాస్, నర్ర దర్శన్‌రెడ్డి, గోపాలదాసు ఉపేందర్, మల్లారెడ్డి, ఎడ్లరాజు, కోతిరాజు, ఆదాం, మెంతెన ప్రభాకర్, నరేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**- సంఘీభావం తెలిపిన ఎమ్మార్పీఎస్**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 24 ప్రభాతవార్త :*



జీపీ ఉద్యోగ, కార్మికసంఘాల మండల జేఏసీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ కార్మికులు వంట వార్పు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గోవిందు ఇసాక్, జిల్లా నాయకులు నలిమెల నాగరాజు, చాడ ఏలియా సమ్మెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ కార్మికులు లేకుంటే గ్రామాల్లో శుభ్రత ఉండదని వారి చిన్న కోరికలను తీర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలని, మల్టిపర్పస్ విధానం రద్దుచేసి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. బిల్ కలెక్టర్లను, కారోబార్లకు పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్‌చేశారు. వారికి ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వ జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, శ్రీనివాస్, ఎండి.సలీం, పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం అధికారిగా శ్రీరాములు

*పాలకుర్తి, జూలై 24 ప్రభాతవార్త :*

పాలకుర్తి అగ్నిమాపక కేంద్రం నూతన కేంద్ర అధికారిగా సిహెచ్.శ్రీరాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1993 బ్యాచ్‌కు చెందిన శ్రీరాములు హాలియా అగ్నిమాపక కేంరదం యందు విధులు నిర్వహిస్తు పధోన్నతిపై పాలకుర్తి అగ్నిమాపక కేంద్రం ప్రధాన అధికారిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్నత సేవలు అందించడంలో సంసిద్ధంగా ఉంటానని తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నాగరాజు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 24 ప్రభాతవార్త :*




స్టేషన్‌ఘన్ ఫూర్ పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా జె.నాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్‌ను ఎస్ఐ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందచేశారు. ఎస్ఐ మాట్లాడుతూ తాను ఇంతేజార్ గంజ్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు కృషి చేస్తానన్నారు. కావున శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

# 28న జరిగే ఏసిరెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి

*రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :*

ఈనెల 28వ తేదీన జిల్లాకేంద్రంలో జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి 30వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రఘునాథపల్లి సీపీఎం మండల కమిటీ సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులురాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం పీడిత ప్రజల విముక్తికోసం జరిగిన మహోత్తర వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోజనగామ ప్రాంతంలో ప్రముఖ పాత్ర పోషించిన త్యాగధనుడు ఏసిరెడ్డి నరసింహారెడ్డి




అని, ఆయన స్ఫూర్తితో మండలంంలో పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు పాటుపడాలన్నారు. ఈనెల 28న జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు హాజరవుతారని, ఈసభకు పార్టీ సభ్యులు ఏసీరెడ్డి అభిమానులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, మైలారపు వెంకటేశ్వర్లు, కడారి ఆంజనేయులు, దావిద్, లవకుమార్, పోషయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## పెంబర్తిలో వరినాట్లతో కేటీఆర్ జన్మదినవేడుకలు

*జనగామ రూరల్, జూలై 24 ప్రభాతవార్త :*



జనగామ మండలం పెంబర్తి గ్రామంలో పెంబర్తి గ్రామంలో వరినాట్లతో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరును ఏర్పాటుచేసి ఆయన జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినట్లు బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు చిన్నబోయిన రేఖ తెలిపారు. ఈసందర్భంగా చిన్నబోయిన రేఖ మాట్లాడుతూ పెంబర్తిగ్రామంలో వరినాట్లు వేస్తూ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన పేరును వరినాట్లతో నాటి అనంతరం కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరబోయిన ఉపేంద్ర, దేవరబోయిన ఆగమ్మ, దేవరబోయిన స్వప్న, హారిక, బంద్రు, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజవరంలో ఘనంగా కేటీఆర్‌జన్మదిన వేడుకలు

*చిల్పూర్, జూలై 24 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కేసీఆర్ తనయుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా తనదైన శైలిలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రిగా నూతన ఒరవడితో దేశ విదేశాలను పర్యటించి పారిశ్రామిక రంగంలో అదేవిధగా ఐటీ రంగంలో అనేక పెట్టుబడులను విదేశాల నుంచి తీసుకవచ్చి అనేక ఐటీ కంపెనీల స్థాపనకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా తయారు చేశారన్నారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, బత్తుల రాజన్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట నూతన ఎస్ఐగా కంకణాల సతీష్

*బచ్చన్నపేట, జూలై 24 ప్రభాతవార్త :*

కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన కంకణాల సతీష్ సోమవారం బదిలీపై వచ్చి బచ్చన్నపేట ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శ్రావణ్‌కుమార్ కొడకండ్లకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా శాంతిభద్రతల పట్ల ప్రత్యేక కృషి చేస్తానని శాంతి భద్రతల విషయంలో ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలన్నారు.




# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

మొగుళ్లపల్లి, జూలై 24, ప్రభాతవార్త

ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కోసం కృషి చేస్తూ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ తరగతులు, అర్హులకు డ్రైవింగ్ లైసెన్సులు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు, ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని యువతా ఈశిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత చెడు అలవాట్లకు గురికాకుండా ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని, లక్ష్య సాధనలో ముందుకు పోవాలని, నేడు అనేక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిలో మెలకువలు నేర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని యువతకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బలుగురు తిరుపతి రావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగ రావు, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాని కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత చ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి రూరల్, జూలై 24, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో రామన్న మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి-సిద్ధు, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు దార పూలమ్మచ శిరప అనిల్, కో-ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ జన్మదిన వేడుకల్లో 14వ వార్డు కౌన్సిలర్

భూపాలపల్లి రూరల్, జూలై 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో తెలంగాణ ఐటి శాఖ మంత్రి కేటిఆరన జన్మదినంను పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, 14వ వార్డు కౌన్సిలర్ దార పూలమ్మ, మహిళా కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భూపాలపల్లి రూరల్, జూలై 24, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సిఎం కేసిఆర్ చిత్రపటానికి విఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపుతో పాటు పేస్కేలు అమలు చేయడాన్ని హర్షిస్తూ ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సిఎం కేసిఆర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పగిడే రాజయ్య, పొనగంటి మోహన్, రజిత, జిల్లాలోని విఆర్ఏలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పీరీల సందడి షురూ..

రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :



ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర ఆరంభ మాసమైన మొహర్రం దేశంలో బుధవారం నెలవంక దర్శనంతో ఆరంభమైనట్లు మతపెద్దలు ప్రకటించారు. సౌది అరేబియాతోపాటు ఇస్లామిక్ దేశాల్లో మంగళవారం రాత్రి నెలవంక దర్శనం ఇవ్వడంతో బుధవారం నుంచే ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభమైనట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా మొహర్రం నెల గురువారం నుంచి అమలులోకి వస్తున్నట్లు పరిగణిస్తున్నారు. ప్రతీ ఏడు మొహర్రం పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకుంటారు. పీరీల పండుగ నేపథ్యంలో మండలంలోని రఘునాథపల్లి, వెల్ది, అశ్వారావుపల్లి, గోవర్దనగిరి, ఫతేషాపూర్ గ్రామాలతోపాటు తండాలలో కూడా పీరీల సావడులు సుందరంగా ముస్తాబు చేయించారు.అశూర్ఖానాల శుభ్రం చేసి రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. అనంతరం పీరీల పెట్టెలను కిందకు దింపి శుభ్రం చేసి సవార్లను ప్రతిష్టించారు. సన్నాయి వాయిద్యాలతో మార్మోగనున్న పల్లెలు కుల మతాలకు అతీతంగా జరుపుకోనున్న మొహరం వేడుకల సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీరీలు తొమ్మిదిరోజుల పాటు ఆయా గ్రామాలు, పల్లె వాసుల పూజలందుకోనున్నాయి. అశూర్ఖానాల ఎదుట తవ్వించిన అలాం (అగ్నిగుండాలు) ల చుట్టు ప్రతీ రోజు సాయంత్రం గ్రామాల్లోని ప్రజలంతా చేరి ఆడిపడనున్నారు. మహిళలంతా ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ సామూహికంగా మట్కి చుట్టు అడే మాతిమా ఆట ప్రజలను విశేషంగా ఆకట్టుకోనుంది. పీరీల పండుగ సందర్భంగా అశూర్ఖానాల వద్ద సన్నాయి వాయిద్యాకారులు ఆలపించే గీతాలు ఆకట్టుకుంటాయి. మొహర్రం నెలారంభంతో గ్రామాల్లో సవార్ల సందడి ఆరంభమైంది.

# అసత్యపు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు

చిట్యాల, జూలై 24, ప్రభాతవార్త

టిపిసిసి సభ్యుడు, కాంగ్రెస్ నియోజకరవ్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, తమపై, అసత్యపు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధుశంశీ కృష్ణలు అన్నారు. మండలకేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ జెండాపై గెలిచి రాజకీయ లబ్దికోసం పార్టీలు మారిన నేతలు ఎవరో గ్రహిస్తున్నారని వారు ఆరోపించారు. జడ్పీటీసీ అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి తమపై, తమ నేతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తమపై జడ్పీటీసీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సమస్యలు ఉన్న ప్రతి వ్యక్తికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు. సమావేశంలో ఎంపిటిసీ దెబ్బేట అనిల్, శ్రీనివాస్ నాయక్, దొడ్డి కిష్టయ్య, పర్లపల్లి కుమార్, సాంభశివుడు, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మార్కండేయ, కుమార్, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ నాయకుల పరస్పర ఆరోపణలు, దూషణలు

**-మండలంలో**

## వేడెక్కుతున్న రాజకీయం

చిట్యాల, జూలై 24, ప్రభాతవార్త

కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల మధ్య పరస్పర ఆరోపణలు, దూషణలు పతాక స్థాయికి చేరుతున్నాయి, ఒకరిపై ఒకరు విలేకరుల సమావేశాల ఎదుట ఆరోపణలు చేసుకోవడం పరిపాటిగా మారుతోంది. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన దుబాసి సరోజన ఆమె కూతురు శ్రీదేవికి పసుపు కుంకుమల కింద ఇచ్చిన వ్యవసాయ భూమిని సరోజన మనుమడు లాక్కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని, ఇందుకు చిట్యాల జడ్పీటీసీ సహకరిస్తున్నట్లుగా ఆరోపిస్తూ, గత ఐదు రోజుల క్రితం ఒన్యూస్ ఛానల్‌లో వార్త కథనం వెలువడింది. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్‌లు బాధితులను పరామర్శించి, స్థానిక జడ్పీటీసీపై ఆరోపణలకు దిగారు. పత్రికల్లో వచ్చిన వార్త కథనాలను ఖండిస్తూ జడ్పీటీసీ సాగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తనపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను సవాల్ చేస్తూ ప్రతి ఆరోపణలకు దిగారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్నా అక్రమాలపై మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ, తమ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వివరించారు. ప్రతిగా కాంగ్రెస్ నాయకులు తిరిగి ప్రెస్ కార్యాలయంలో ఇరు పార్టీల నాయకుల ఆరోపణల నేపథ్యంలో అవినీతి, అక్రమాల బహిరంగ చర్యకు సవాల్ విసురుతూ ఆరోపణలకు దిగారు. పార్టీల బలబలాలు రానున్న ఎన్నికల్లో ప్రజలే తీర్పు ఇస్తారని ఎవరి డబ్బా వారు వాయించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నుండి జడ్పీటీసీల మధ్య మాటల యుద్ధం గత ఐదు రోజులుగా కొనసాగుతూనే ఉంది. ఇరు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య పరస్పర ఆరోపణలు, దూషణలు మండలంలో కొనసాగడంతో ఎన్నికల వేడి వాతావరణం మొదలైనట్లు ప్రజలు భావిస్తున్నారు. అయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా పరిశీలిస్తే అవి పూర్తిగా వ్యక్తిగతంగా ఉన్నాయని ఇరు పార్టీల నాయకులు, రాజకీయ పరిశీలకులు ఓకోణంలో భావిస్తుండగా, దుబాసి సరోజన, ఆమె కూతురు శ్రీదేవి భూమికి సంబంధించి పట్టాను పొంది కుటుంబ కలహాల నేపథ్యంలో సరోజన ములుగు మండలం ఇంచర్లకు వెళ్లి జడ్పీటీసీపై ఆరోపణ చేయడం సరైంది కాదని మరో కోణంలో భావిస్తున్నారు. ఏది ఏమైనా ఇరు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు ఆరోపణలకు దిగడంతో గత ఐదు రోజులుగా మండలంలో రాజకీయం వేడెక్కుతుంది.

# కాంగ్రెస్ నేతలారా ఇట్లా అయితే ఎట్లా

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

మానుకోట కాంగ్రెస్‌కు పెట్టనికోట కాని గెలుచులేదు అందుకు కారణం అనేక మంది పోటీ పడటం సీటురాకపోతే అందులోనే ఉండి వెన్నుపోటు పోడవటం, కొందరు ఇండిపెండెంటుగా పోటీలో ఉండటం వల్లనే గెలిచే అవకాశం ఉన్న సీటును ప్రతిసారి చేజార్చుకోవడం కొనసాగుతుంది. 2009లో అందు కలిసి కట్టుగా ప్రచారం చెయ్యడంతో నాడు కాంగ్రెస్‌గెలిచింది 2014లో పార్టీలోనే ఉండి వెన్నుపోటు వల్ల ఓటమి 2018లో కూడా ఇదే స్థితి ఇప్పుడు ఏమైనా మారే పరిస్థితి ఉందా అంటే జనం మాత్రం లేదనే అంటున్నారు. అందుకు కారణం కూడా లేక పోలేదు సీటు



ఎవ్వరి వస్తుందో తెలియదు కాని మానుకోట సీటుపై ప్రదానంగా ముగ్గురు ఆశావాహులు ఉన్నారు. కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు తెలంగాణ అదికారప్రతినిది డాక్టర్ బెల్లయ్యనాయక్ ,డాక్టర్ మురళీనాయక్ లు తమకే టికెట్ కన్‌ఫాం అయ్యిందని అందుకే ప్రచారం చేసుకుంటున్నామని చెప్పడమే గాక సొంత క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేసి అక్కడి నుండి తమ కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ రోజువారిగా గ్రామాలకు వెళ్లడం జనంను కలవడం కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరిస్తున్నరు . మరో వైపు ఇదే నేతలు అదిష్టానం ఎవ్వరి అభ్యర్థిగా ప్రకటించినా తాము కలిసి ప్రచారం చేస్తామని చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడంలేదు. అందుకు కారణం గతంలో జరిగిన పరిణామాలే కారణం కావచ్చు. మీ ముగ్గరికి చిత్తశుద్ది ఉంటే కలిసి ఉమ్మడి కార్యక్రమాలు చేస్తూ ప్రజలవద్దకు పోయి తమలో ఎవ్వరికి సీటు కెటాయించినా కలిసే



నడుస్తామని ప్రజలకు ముందుగా భరోసా కలిసించండి అలా కాకుండా ఎవ్వరి వారుగానే ప్రజలవద్దకు పోవడం వల్ల చెడు సంకేతాలు పొయ్యే వాతావరణమే కన్పిస్తుంది. అలానే జరిగింతే గతఫలితాలనే చూడాల్సి వస్తుంది. బలరాంనాయక్‌కు సోనియా అశీస్సులు రేవంత్ అశీస్సులు బలంగా ఉండగా బెల్లయ్యనాయక్‌కు రాహుల్ అశీస్సులు ,రేవంత్ అశీస్సులు ఉన్నాయి డాక్టర్ మురళీ నాయక్‌కు మానుకోట జిల్లా అద్యక్షుడి అశీస్సులు ఉన్నాయి. జిల్లాఅద్యక్షుడికి రేవంత్‌రెడ్డితో దగ్గరి సంబందాలు ఉన్నాయి. అయితే ఇటీవల మానుకోట నియోజకవర్గంలోని మండలఅద్యక్షుల నియామకాలలో బలరాం చెప్పినవారికే అవకాశం ఇవ్వడంతో సీటు కూడా అటుగానే అవకాశం ఉంటుందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతుండగా కాంగ్రెస్‌లో అలా ఉండదు ఏమైనా జరగవచ్చు 2018లో ఏమిజరిగిందో అందరికి తెలుసు. అందుకని అదిష్టానం ఈ ముగ్గురిని కాదని మరొకరికి ఇచ్చినా ఆశ్చర్యపడాల్సింది ఏమి లేదు. ప్రజలు అద రిద్దామన్నా అందిపుచ్చుకునే స్థితిలో లేరు. అందుకు నిదర్శనం కలిసి ప్రచారం చెయ్యకపోవడమే. విచిత్రమం ఏమిటంటే బలరాంనాయక్ వెంట తిరిగే కార్యకర్తలు నాయకులు బెల్లయ్యప్రచారంలో కన్పించరు అట్లనే బెల్లయ్యవెంట ఉన్న వాళ్లు బలరాం ప్రచారంలో ఉండరు మురళీనాయక్ ప్రచారంలో కూడా ఈ నాయకుల వెంట ఉండే వారు ఉండరు. ఒక విదంగా విడిపోయి ప్రచారం చేస్తూ సీటునాదే పోటిలో ఉండేదినేనే అంటూ ఈ ముగ్గురు ప్రచారం చేసుకుంటున్న తీరు చూస్తున్న ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. .కాంగ్రెస్ పార్టీ ఈ ముగ్గురు నేతలతో సామావేశం ఏర్పాటు చేసి సీటు ఎవ్వరి ఇస్తారో



చెప్పడం మిగిలిన వారికి పార్టీ గెలిచిన తర్వాత పదవుల అవకాశం చెప్పడం అలా కూడా వినక పోతే పార్టీ నుండి సాగనపడం చేపట్టాలి, ఒకే పార్టీకి చెందిన నేతలు కలిసిరాకుండా వేరువేరుగా గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలను కలుస్తున్న తీరు పట్ల కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదిష్టానం నాన్చుడు దోరణి కొనసాగిస్తే చివరికి ఇండి పెండెంటుగానో లేదంటే పార్టీలో ఉండి వెన్నుపోటుదారులుగానో కొనసాగే అవకాశం ఉంటుంది. ఇప్పుడే కలిసి నడవని వారు సీటు రాకపోతే కలిసి ప్రచారం చెయ్యడం ఎలా సాధ్యపడుతుంది అందుకే ఇంకా ముదిరి పాకాన పడక ముందే ఐక్యం చేస్తే మేలు జరుగుతుంది. లేదంటే పాత ఫలితాలనే చూడాల్సి వస్తుందనే బావనను ప్రజలు వ్యక్తం చేస్తూ ఇట్లాఅయితే ఎట్లా అని అంటున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మహబూబాబాద్, జూలై24, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును త్వరితగతిన పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రజావాణి సందర్బంగా సోమవారం ప్రజలను ధరఖాస్తులను స్వీకరించారు. బయ్యారం మండలం బాలాజీపేటకు చెందిన గ్రామస్థులు తునికాకు సేకరిస్తున్న తమకు 2016నుండి రావాల్సిన బోనస్ బకాయిలు విడుదల చేయగా ప్రజాప్రతినిధులు, ఇతర వ్యక్తులు అన్యాయంగా అసలు తునికాకు సేకరణ చేయని వారికి బ్యాంకు ఖాతాలు ఓపెన్‌చేసి డబ్బులను తీసుకుం టున్నారని అట్టివారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు ధరఖాస్తులో కోరారు. కలెక్టరేట్‌కు వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు తదితర శాఖలు తెలుసుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సూచికబోర్డు ఏర్పాటు చేయాలని గాంధిపురానికి చెందిన వారు కోరారు.



ఈ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, డీఆర్‌డిఒ సన్యాసయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## హరితహారంలో మొక్కలునాటిన అధికారులు



మహబూబాబాద్,జూలై24, ప్రభాతవార్త

సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్ శశాంక మొక్కలు నాటారు. అదేవిధంగా జెడ్పిసీఈవో రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణిలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో మొక్కలు నాటి విజయవంతం చేయాలన్నారు. ఈ వర్షాకాల సీజన్‌లో అధికంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడా వారే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారి వెంకటరమణ, విద్యాశాఖ అధికారి రామారావు, డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు

మహబూబాబాద్, జూలై24, ప్రభాతవార్త



కీటక జనిత వ్యాదులు, క్షయవ్యాధి నిర్దారణ పరీక్షలపై ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ తెలిపారు. సోమవారం శిక్షణ శిభిరంలో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలందరికి మలేరియా, టిబి నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చికెన్‌గున్య, మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, రక్తపూతల సేకరణ, నిర్దారణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. టిబి నుండి రక్షించుకోవాలంటే ప్రోటీన్లతో కూడిన పోషకాహారం తీసుకోవాలన్నారు. బలవర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా బరువుపెరుగడం జరుగుతుందని, మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాలు కూడా ఉండవన్నారు. ప్రభుత్వం టిబి చికిత్స తీసుకునే వారికి పోషకాహార నిమిత్తం ప్రతినెల రూ.500 ఆరు నెలల కాలం ఇవ్వడానికి డి.బి.టి పథకాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మురళీధర్, అంబరీశ, సుదీర్‌రెడ్డి, కెవి రాజు, రవీందర్‌రావు, రుక్ముద్దిన్, శ్రీధర్, జవహర్, శరత్‌బాబు, శ్రీధర్, నీలిమ, శ్వేత, అశోక్, పురుషోత్తం, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్, జూలై24, ప్రభాతవార్త

హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటేష్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సంఘం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో హమాలీలకు సంక్షేమబోర్డు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, 55సంవత్సరాలు దాటిన హమాలీలకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని, ఇల్లులేని హమాలీలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, లింగన్న, రాంమూర్తి, ఉప్పలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఒసిలకు ఒసిబంధు ఇవ్వాలి

మహబూబాబాద్, జూలై24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులసంఘాలకు ఇచ్చిన మాదిరిగానే ఒసిలకు కూడా ఒసిబంధు ప్రవేశపెట్టాలని మహబూబాబాద్ జిల్లా కమ్మసంఘం నాయకులు వంకాయలపాటి రామారావు ఒక ప్రకటన ద్వారా కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఒసి కులస్తులలో నిరుపేదలు ఉన్నారని వారికి ఒసిబంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత దశాబ్దకాలంగా ఒసిలు వెనుకబడి పోయారని వారిని కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒసి కులాల్లో సంవత్సర ఆదాయం రూ.2లక్షల కంటె తక్కువ ఉన్న వారికి ఒసిబంధును ప్రవేశపెట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దళితులకు ఇచ్చిన మాదిరిగా ఒసిలోని నిరుపేదలకు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కూడా మంజూరు చేయాలన్నారు. ఒసిలంటే ధనకులుగానే చూస్తారని ఒసిలో కూడా దారిద్ర్యరేఖకు దిగువన అనేక మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒసిలకు ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఒసిబంధును అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట ఒసి కులసంఘం నాయకులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తాం

మహబూబాబాద్, జూలై24, ప్రభాతవార్త



ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పి ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు.

## జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డికి జీపీ కార్మికుల వినతి

*లింగాలఘణపురం, జూలై 24 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమ్మెలో మండల జీపీ కార్మికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ కార్మికులు మూడు నాలుగు రోజులు పారిశుధ్య పనులు చేయకపోతే గ్రామం మొత్తం దుర్వాసన కంపు లేచి గ్రామప్రజలు రోగాల బారిన పడతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా 10లక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దీక్షా శిబిరాన్ని సందర్శించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. కార్యక్రమంలో జీపీ ఉద్యోగులు, కార్మికులతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు

*చిల్పూర్, జూలై 24 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండ నాయకులు, సర్పంచ్‌లు సోమవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సభ వేడుకలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి ఇడవెల్లి విజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు లోడం రవీందర్, ఏదునూరి రవీందర్, కొయ్యడ రాందాస్, శ్రీధర్, మోతె రాజు, సాంబరాజ్, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## జీపీ ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

*జఫర్‌గడ్, జూలై 24 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు నిరవధికంగా చేపట్టిన సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కేటీఆర్ జన్మదినం సందర్భంగా అర్ధనగ్నంగా నిరసన తెలుపుతు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇకనైనా తమ సమస్యల పరిష్కార దిశగా చూపాలని అన్నారు. కార్యక్రమంలో ఓరుగంటి రాజు, క్రాంతికుమార్, నవీన్, కుమార్, రబ్బాని, మల్లేశం, శ్రీను, ఎల్లయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

*నర్సింహులపేట, జూలై24, ప్రభాతవార్త*

కార్యకర్తలకు ఆపధ వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటానని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త డబ్బుకాటి రాములు ఇటీవల మృతిచెందడంతో పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు శంకర్, వార్డు సభ్యుడు దొంతు రాంమూర్తి, నాయకులు బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూలై 24, ప్రభాతవార్త*



భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటీసీలు పూర్ణచందర్ రావు, కవితా పాపిరెడ్డి, కర్రె మంజుల-అశోక్ రెడ్డి, జంబుల తిరుపతి, కటుకూరి పద్మ-నరేందర్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావు, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, నాయకులు ఎండి రబ్బాని, జన్నె యుగేందర్, పాండ్రాల వీరస్వామి, సురేష్, అల్లం రవీందర్, పెరుమాండ్ల రవీందర్, రమణాచారి, ఆరేపల్లి నరసింహ రాములు, రాజేందర్, మేడిపల్లి శ్రీనివాస్, చాకిలి రవి, మహిళా నాయకురాలు శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరుకున్న జీపీ కార్మికుల సమ్మె

*రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :*



జీపీ కార్మికులను పర్మినెంట్ చేయడంతోపాటు జీవో 60ప్రకారం కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని, అలాగే కారోబార్లు, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్‌చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మికసంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగాని రాజేష్, కొయ్యడ బుచ్చయ్య, బుస్సారి సత్యనారాయణ, భిక్షపతి, రాపోలు రాజ్‌కుమార్, యూసఫ్, ప్రభాకర్, లక్ష్మి, భారతి, అరుణ, నర్సింహా, సంజీవ, పరమేశ్, వెంకటలక్ష్మి, మల్లేశం, రవి, పరుశరాములు పాల్గొన్నారు.

## యూత్ ఐకాన్ కేటీఆర్

*నర్సింహులపేట, జూలై24, ప్రభాతవార్త*

జనహృదయ నేత, రాష్ట్ర యూత్ ఐకాన్ కె. తారకరామారావు అని మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. సోమవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. తండ్రికి తగ్గ తనయుడని, రాష్ట్రానికి వేలకోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత కేటీఆర్‌దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్ల నాగన్న, ఆలయ చైర్మన్ బొల్లం రమేష్, నర్సింహారెడ్డి, శివప్రసాద్, మదార్, కుమార్, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

*నెల్లికుదురు, జూలై24, ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరం పాటుపడుదామని మండల విద్యాశాఖ అధికారి జి.రాము అన్నారు. సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, సాయిలు, చంద్రశేఖర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ఎస్సైలు


*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మణుగూరు పోలీసు స్టేషన్ నూతన ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీను, బి.రాజేష్‌కుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగా గొడుగుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మయిల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా గులాబి సింబల్‌తో చేపించిన గొడుగులు పంపిణీ చేసి ప్రతి మండలానికి 200 గొడుగులు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు అండగా ప్రభుత్వం

### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మున్నూరు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూర్గంపాడు మండలం మున్నూరు కాపు సంఘం నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు వీఆర్ఏల ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ అమలు చేసిన సందర్భంగా ఆనందోత్సాహంతో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం రాష్ట్ర వీఆర్ఏల జేఏసీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఈసం భాగ్యలక్ష్మి, రాణి, స్వప్న, సాలయ్య, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు



కేసముద్రం, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, మున్సిపల్‌శాఖల మంత్రి, బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) జన్మదిన వేడుకలను సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని జో ్యతిరావుపూలే సెంటర్‌లో పార్ీ ట మండలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మంత్రి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భోజన పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా, ఇండియన్ ఐటికి అంబాసిడర్‌గా కెటిఆర్ విశేష ప్రజాదరణ పొందుతున్నారని, రాష్ట్రంలో ఐటి రంగ విస్తరణకు నిరంతరం శ్రమిస్తున్న కెటిఆర్ మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒలం చంద్రమోహన్, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణరావు, వైస్‌ఎంపిపి నవీన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నజీరహ్మద్, శ్రీనివాస్, వెంకన్న, వీరు, ప్రభాకర్, రవీందర్‌రెడ్డిలతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పంచాయతి కార్మికుల వంటావార్పు



గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

గూడూరులో పంచాయతి ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సమె ్మ శిబిరంలో పంచాయతి కారి ్మకులు తమ ఆందోళనను కొనసాగించారు. సమ్మెలో భాగంగా పలు రూపాల్లో నిరసనలు తెలుపుతున్న కార్మికులు సోమవారం వంటావార్పు నిర్వహించి తమ నిరసన తెలిపారు. సమ్మె శిబిరం వద్ద వర్షంలో తడుస్తూ కూడా వంటావార్పు నిర్వహించారు. సమ్మెలో పాల్గొన్న పంచాయతి కార్మికులతో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందికి వంటావార్పులో తయారు చేసిన భోజనాన్ని రోడ్డు పక్కన టెంట్ కింద వడ్డించారు. పంచాయతి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెపై ప్రభుత్వం ధృష్టి సారించి తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పంచాయతి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ ఉద్యోగ భధ్రత కల్పించాలని, ప్రభుత్వ ప్రత్యేక గ్రాంటు ద్వారానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్మిక సంఘాల జెఎసి నాయకులు వెంకటయ్య, మొహినొద్దీన్, గోపాల్, ఉప్పలయ్య, సత్యనారాయణ, ముత్తయ్య, అయిలయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, వీరమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

నిరుపేద ముస్లిం మైనారిటీ వర్గాలకు రూ.లక్ష ఆర్థికసాయం మంజూరు చేస్తు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బిఆర్‌ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చిత్రపటాలతో ఉన్న ఫ్లెక్సీకి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే జిఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, వేణుగోపాల్‌రెడ్డి, సంపత్‌రావు, చీదురు వెంకన్న, మున్నా, హైమద్, వహీద్, జావేద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ



కాటారం, జూలై 24, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో మంతెన అంకయ్య, చేపెల్లి రాజక్క, మడక తిరుపతి, చీరాల వీరారెడ్డి, గుర్రాల నర్సయ్య, కొత్తపల్లి రాంరెడ్డి, పున్నమి లచ్చయ్య, కుంభం లచ్చిరెడ్డి, రత్నలక్ష్మి, చల్ల మల్లయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట ఏసిపిగా తిరుమల్



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో భారీగా బదిలీల పర్వం కొనసాగుతున్న తరునంలో నర్సంపేట ఏసీపీగా తిరుమల్ సోమవారం విధులు చేపట్టారు. ఇంత కాలం ఇక్కడ పనిచేసిన ఏసిపి సంపత్‌రావు ఇంటలీజెన్స్ విభాగానికి బదిలీ కాగా ఇదే శాఖలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న బదిలీపై నర్సంపేటకు వచ్చారు. గతంలో ఇదే డివిజన్‌లో నెక్కొండ సిఐగా పనిచేసిన తిరుమల్‌కు డివిజన్‌పై అన్ని రంగాల్లో అవగాహన ఉంది. ఈ సందర్భంగా ఏసిపి సంపత్‌రావు సోమవారం తిరుమల్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఏసిపి తిరుమల్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు.

## పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. గత 20 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సిబ్బంది తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట ఎంపిడివో కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావంగా దీక్షకు మద్దతు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల్లో మమేకమవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అతికొద్ది వేతనంతో తమ కుటుంబాలను పోషించలేక వాళ్ల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రబుత్వం పెడచెవున పెడుతుందన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి దొంతి పరామర్శ



చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యురాలు దొంతి యాదమ్మ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, అన్నెబోయిన రమేష్, భద్రయ్య, చిట్టె లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పొనుగోడు పాఠశాలలో అధికారుల విచారణ



గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు పాఠశాలను ఎమ్యీఓ శ్రీదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కాంతారావులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో ఎస్‌ఎంసి చైర్మన్ పాఠశాల హెచ్‌ఎంపై చేసిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టారు. అయితే ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ ఫిర్యాదు దారుడైన ఎస్‌ఎంసి చైర్మన్ విచారణకు హాజరు కానందున తమ విచారణను మరో రోజుకు వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్థిక పరమైన అంశాలతో పాటు మొత్తం 15 అంశాలపై ఆరోపిస్తూ హెచ్‌ఎంపై పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ జమీల్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారని, తమ విచారణ సందర్భంగా సోమవారం హెచ్‌ఎం పూల్‌సింగ్‌ను ఈ ఆరోపణలపై అంశాల వారీగా ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలోనే విచారణ జరిపినట్లు తెలిపారు. ఎస్‌ఎంసి చైర్మన్ హాజరు కాకపోవడం వల్ల విచారణ పూర్తి స్థాయిలో చేయలేకపోయామని వారు తెలిపారు. ఇదిలా ఉండగా అధికారులు పాఠశాలను సందర్శించినట్లు తెలుసుకున్న పలువురు పేరెంట్స్‌తో పాటు కొంత మంది గ్రామస్తులు కూడా పాఠశాలకు చేరుకొని అధికారులతో మాట్లాడి వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిసింది. ఎస్‌ఎంసి కమిటీని కొత్తగా ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను పాఠశాలలో నియమించాలని కోరుతూ వినతి పత్రాలు ఇచ్చినట్లు కాంప్లెక్స్ హెచ్‌ఎం కాంతారావు తెలిపారు. గతంలో పని చేసిన ప్రైవేటు ఉపాధ్యాయులు ఈనెల 19 నుండి విధులకు రాకపోవడంతో పాఠశాల అవసరాల ధృష్ట్యా ఇప్పటికే నలుగురిని డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపించగా వారు విధులకు హాజరువుతున్నారని, మరొక ఐదుగురిని మంగళవారం నుండి పాఠశాలకు పంపించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వీరి వెంట మండల నోడల్ అధికారి హనుమంతరావు కూడా పాల్గొన్నారు.

## చిర్రకుంటతండాలో వైద్య శిబిరం



గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణపై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్యాధి కారులు అప్రమత్తమ య్యారు. ఈమేరకు గ్రామాల్లో వైద ్య శిబిరాల నిర్వహణతో పాటు దోమల నివారణకు మందుల పిచికారి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని అయోధ్యా పురం పిహెచ్‌సి పరిధిలోని చిర్రకుంటతండాలో ప్రత్యేక వైద్యాశిబిరం నిర్వహించి తండావాసులకు వైద ్య పరీక్షలు నిర్వహించారు. తండాలో 56 మందికి వైద్య పరీక్షలు చేయగా అందులో 56 మందిని పరీక్షించి అందులో ముగ్గురు జ్వరంతో భాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని, వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి మందులు ఇవ్వడం జరిగిందని పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తండా వాసులకు వివరించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని చిన్నఎల్లాపురం, హాముతండా గ్రామాలలో సోమవారం ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేయించినట్లు వైద్యాధికారిణి తెలిపారు. కార ్యక్రమంలో సర్పంచ్ బాలునాయక్, మలేరియా సబ్‌యునిట్ అధికారి గోపిచంద్, సూపర్‌వైజర్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



## గిరిజన దర్బార్‌లో పీవో అంకిత్

**ఏటూర్‌నాగారం, జూలై 24, ప్రభాతవార్త:** గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఐటిడీఏ పీవో అంకిత్ అన్నారు. స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతులను పరిష్కరించాలని కోరుతూ పీవోకు వినతిపత్రాలు అందజేశారు. గోవిందరావుపేట మండల, చల్వాయి గ్రామానికి చెందిన అప్పని లక్ష్మీనారాయణ అంగన్‌వాడ కేంద్రాల యొక్క బిల్లులు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో వట్టం నర్సింహారావు ఆకులవారి ఘన్‌పూర్‌లో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు చుట్టు ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ములుగు మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన సునీల్ రాజు ఆశ్రమ పాఠశాలలో బోధించుటకు అవకాశం ఇప్పించాలని , మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన నందిని సేల్స్ మెన్ పోస్టు ఆర్డర్ ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే పలువురు గిరిజనులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఐటిడీఏ పరిధిలోని వివిధ శాఖల అధికారులకు పీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య , ఆరోగ్య కార్యకలాపాలపై ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలు నిర్వహిచండంపై దృష్టిసారించాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల పారిశుధ్య ఏర్పాట్లును పర్యవేక్షించాలని ఎంపిడిఓకు ఆదేశించారు. ఐటిడిఏకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా బైక్ అంబులెన్స్‌లు మంజూరైయ్యాయని, అవసమైన ప్రదేశాలు, పీహెచ్‌సీలను గుర్తించి ప్రతిపాదనలను పంపాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వోను ఆదేశించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని , కొత్తడైట్ చార్జి ప్రకారం మెనూలో మార్పు చేయాలని ప్రిన్సిపల్స్‌కు సూచించారు. అటవీ భూముల మల్లింపు కోసం పెండింగ్ ఉన్న ప్రతిపాదనలన్నింటినీ ఏకీకృతం చేయాలని డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఎఫ్ఆర్‌లను ఆదేశించారు. గిరిజన సంక్షేమ సంస్థలలో మరమ్మతులు, స్థితి గతులపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సమీక్షించారు. కొత్తగా మంజూరైన ఎంఎస్, ఎంఈ యూనిట్ల కోసం నివేధిక తయారీపై ఏపీఓ జేడిఎంతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏఓ దామోదర్‌స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, ఇఇ హేమలత, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో క్రాంతి కుమార్, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం స్కీంలు రైతులకు వివరించాలి

## జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గౌస్ హైదర్



**ములుగు, జూలై 24, ప్రభాతవార్త :** ఆయిల్ ఫాం, హార్టికల్చర్ స్కీంల గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గౌస్ హైదర్ అన్నారు. జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఆయిల్ ఫాం సాగు చేయడం ఎంతో లాభదాయకమని ఆయన తెలిపారు. అలాగే హార్టికల్చర్ సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరోడ్డు మీదుగా వెళ్ళేదెలా?

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం

## రోడ్డు మరమ్మత్తులకు కలెక్టర్ నిధుల మంజూరు

## తూతూ మంత్రంగా మరమ్మత్తులు

## గుంతల మయంగా మంగపేట రోడ్లు

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

**మంగపేట జూలై 24, ప్రభాతవార్త** మంగపేట మండలంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా గుంతలే దర్శన మిస్తున్నాయి గత కలెక్టర్ నిధుల నుండి రోడ్ల మరమ్మత్తుల కోసం డబ్బులు కెటాయించగా కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నాశిరకంగా పనులు చేసి డబ్బులు తీసుకున్నారు. ఆపైన ఇసుక లారీలు నిత్యం మండలం నుండి వందలాధి ఇసుక లారీలు వరంగల్, హైద్రాబాద్‌కు ఓవర్‌లోడ్‌తో తరలుతున్నాయి. దీనితో రోడ్డులు ఎక్కడిక్కడ గుతలు పడి అధ్వన్నంగా మారాయి. ఈరోడ్డు మీదుగా వాహనాలు వెళ్ళాలంటే వాహనదారులు బయపడుతున్నారు. నిత్యం ప్రమాధాలకు గురవుతున్నారు. వర్షాకాలం మొదలుకాగానే రహదారులు మరమ్మత్తుల పేరుతో సంబందిత కాంట్రాక్టర్ ప్రధాన రహదారులను నాశిరకం పనులు చేయడంతో మండల ప్రజలకు శాపంగా మారింది. కమలాపురంలోని సబ్ స్టేషన్ నుండి జీడివాగు వరకు, కమలాపురం నుండి భోరునర్సాపురం వరకు ప్రధాన రహదారులు అధ్వన్నంగా రోడ్లు మారాయి, ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి వాహనదారులు ఎటునుండి వెళ్ళినా ఆగుతల్లో పడి గాయాల పాలవుతున్నారు. గత 4రోజుల క్రితం నూతనంగా వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఆరోడ్డు మీదుగా మంగపేటకు వాహనంలో వచ్చిన ఆసమయంలో ఆమె కూడా చాలా ఇబ్బంది పడ్డారని సమాచారం. ఆరోడ్డు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతుంది. మంగపేటకు కమలాపురం దారి మధ్యలో ఉన్న దొంగలవొర్రె వద్ద రోడ్డు ధారుణంగా ఉంది గతంలో తన భర్తతో కలిసి విధులకు తాడ్వాయి వెళ్ళుతున్న క్రమంలో దొంగల వొర్రెవద్ద గుంటలో మోటర్ సైకిల్ పడి ఇద్దరూ కిందపడిపోయారు భార్యకు తలకు బలమైన గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది భర్త ప్రాణాపాయం నుండి త్రుటిలో తప్పించుకున్నాడు. కళ్ళముందే భార్య చనిపోవడంతో ఏమీ చేయలేక నిస్సాహాయస్థితిలో ఉండిపోయాడు. ఈపాపం ఎవరిది ఎంత మంది ఈవిధంగా ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు మరమ్మత్తులు చేసే సమయంలో అధికారులు లంచాలు తీసుకుని చూసీ చూడనట్లుగా వ్యవహరించడమే దీనికి కారణం. మంగపేట మండలంలోని ఇసుక లారీలు నిత్యం 4ఇసుక క్వారీల నుండి వందలాధి ఇసుక లారీలు వరంగల్, హైద్రాబాద్ వరకు ఓవర్ లోడ్‌తో వెళ్ళుతున్న ఇసుక లారీల దెబ్బకు ఏదో ఒక రకంగా ఉన్న రహదారులు సైతం గుంతల మయంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని వాహనదారుల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.





# ప్రతి ఏటా ఇక్కడ గింతే మరీ..!

## వాహనాలు దిగబడడం ఖాయం

## దిగబడిన ఎరువుల బస్తాల లారీ



**మహాముత్తారం, జూలై 24, ప్రభాతవార్త** మహాముత్తారం మండలకేంద్రంలోని యామన్‌పల్లి-మహాముత్తారం గ్రామాల మధ్య వాగు గత సంవత్సరం కురిసన భారీ వర్షాలకు వాగు ఆవరణలో గండి పడింది. దీంతో తాత్కలికంగా మట్టి పోయించి రవాణా సౌకర్యం కల్పించారు. మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నీరు నిల్వ ఉండడంతో ఆదివారం పిఏసిఎస్‌కు సంబంధించిన ఎరువుల బస్తాల లారీ దిగబడింది. దీంతో రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో చేసేదేమీ లేక డిసిఎంలో గల సరుకును వేరొక డిసిఎంలోకి దిగుమతి చేసుకోవడంతో వాహనాల రవాణా సుఖాంతం ఏర్పడింది. ఏది ఏమైనా ప్రతి ఏటా ఇలాంటి సమస్యే ఉత్పన్నమవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. తాత్కలికంగా కాకుండా శాశ్వత మరమ్మతులు నాణ్యతతో కూడిన పనులను చేపట్టి మండల ప్రజలకు ఇలాంటి కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# సింహాచలంలో కేటీఆర్ పేరుతో ప్రత్యేక పూజలు

**కమలాపూర్ జూలై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా సింహాచలంలో బిఆర్ఎస్ హుజురాబాద్ నేతలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుజురాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నేతలు తక్కళ్లపెల్లి సత్యనారాయణ రావు, పింగళి ప్రదీప్ రెడ్డిలు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు, బంగారు తెలంగాణ అభివృద్ధిలో అలుపెరగని పోరాట యోధుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత, నిత్యం ప్రజల్లో మమేక మౌతున్న తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా విశాఖపట్నంలోని శ్రీ వరలక్ష్మి సింహాచలం అయంలో కేటీఆర్ పేరు మీద అర్చన, హోమం చేయించామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి పొందాలని కోరారు. బిఆర్ఎస్ హాజురాబాద్ నాయకులు ఆలేటి శ్రీరామ్, వంగ అశోక్, నూనే అఖిల్, మాట్ట రాజ్ కుమార్, ఇనగల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యంషాపు యాజమాన్యం నిబంధనలు పాటించాలి

## హద్దులు మీరితే చట్టపరమైన చర్యలు

## సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ బారి

**వరంగల్ క్రైం జూలై24 ప్రభాతవార్త:** నగరంలోని మద్యం దుకాణాలు నిబందనలు పాటిస్తూ నిర్వహించుకోవాలని సెంట్రలో జోన్ డీసీపీ ఎం.ఎ బారి అన్నారు. సోమవారం సెంట్రల్ జోన్ మద్యం దుకాణం వ్యాపారస్తులతో కమీషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ మద్యం దుకాణాల పరిసురాల్లో ఎవరు మద్యం సేవించకుండా తగు జాగ్రత్త తీసుకోవాల్సిన భాద్యత దుకాణం యాజమాన్యంపై వుందని, మద్యం కోనుగోలు చేసేందుగా పార్కింగ్ చేయించేదుకు ప్రత్యేక వ్యక్తులను నియమించుకో వాలని సూంచించారు. వినయోగ దారులతో ఏదైగా గొడవ జరిగితే వారిపై మద్యం దుకాణం యజమని కానీ సిబ్బంది వినియోగదారులపై చేయి వేసుకోవద్దని, ఏదైనా సమస్య వుంటే తక్షణమే డయల్ 100ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు కిషన్, కిరణ్ కుమార్, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్లు ముస్క శ్రీనివాస్, డి.మల్లేశం పాల్గొన్నారు.